


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 175
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ పంచమి మ.1.11, మూల పూర్తి, వర్జ్యం మ.1.03 నుంచి 2.51 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.27 నుంచి 1.16 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- 1,508 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- ఫైనాన్షియల్ స్టాక్స్ మద్దతుతో రాణించిన సూచీలు
- కలిసివచ్చిన విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు
- 414 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

## కశ్మీర్‌ను ఖాళీ చేయండి


6లో

### పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్

కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. "విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుంది..? కశ్మీర్ భారత భూభాగం" అని తేల్చిచెప్పింది.

## బిల్లులపై గడువు.. స్పందించిన ధన్‌ఖడ్

- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి తీసుకోవడానికి గడువును విధించిన సుప్రీం
- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని స్పష్టం
- ఈ అంశంపై తాజాగా స్పందించిన ఉపరాష్ట్రపతి


6లో

## దాల్మియా సిమెంట్స్‌కు ఈడీ షాక్


2లో

### రూ.793 కోట్ల విలువైన ఆస్తులకు ఈడీ ఎటాచ్‌మెంట్

ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. దశాబ్దానికి పైగా దర్యాప్తు జరుగుతున్న ఈ కేసుల్లో ఈడీ, సీబీఐ నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వేగం పెంచాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న దాల్మియా సిమెంట్స్ కు ఈడీ భారీ షాకిచ్చింది. దీంతో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయనే టెన్షన్ నెలకొంది. గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో కడప జిల్లాలోని 417 హెక్టార్ల సున్నపురాయి గనుల్ని దాల్మియా సిమెంట్స్ కు లీజుకు అప్పగించింది.

## వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి
# మార్పులు చేయొద్దు

### సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



- వక్ఫ్ కౌన్సిల్లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని స్పష్టీకరణ
- సమాధానం ఇచ్చేందుకు వారం గడువు కోరిన కేంద్రం
- తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా
- ఇండియా కూటమితో కలిసి పోరాడుతామన్న బెంగాల్ సీఎం మమత

వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్పు సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది.

వివరాలు-6లో

## వచ్చే ఏడాది మార్చి నాటికి
# నక్సల్స్ అంతం

- నక్సల్స్ ఏరివేత మిషన్‌కు సీఆర్పీఎఫ్ వెన్నెముక
- సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవంలో అమిత్ షా

దేశంలో నాలుగు జిల్లాలకే పరిమితమైన నక్సలిజం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి అంతమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నక్సలైట్ల ఏరివేత మిషన్కు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) వెన్నెముక లాంటిదని అభివర్ణించారు.


6లో

## రాహుల్ గాంధీ అమెరికా పర్యటన ఖరారు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# గోశాల గొడవలో హైటెన్షన్

- అటు వైసీపీ - ఇటు టీడీపీ సై అంటే సై
- ఎస్కార్టులతో ఎమ్మెల్యేలకు పోలీసులు అనుమతులు
- గోశాలకు రావాలంటూ భూమనకు టీడీపీ ఎమ్మెల్యేలు ఫోన్
- తనని అడ్డుకుంటున్నారంటూ భూమన నిరసన
- ఎంపి నేరుగా వచ్చినప్పుడు మీకే మైందని ఎమ్మెల్యేల నిలదీత
- తామెవరినీ అడ్డుకోలేదని, భూమన మందీ మార్బలంతో వస్తామంటే నిలువరించామన్న ఎస్పీ

అంతన్నారు.. ఇంతన్నారు.. గోశాలలో వందలాది గోవులు చనిపోతున్నాయన్నారు.. పాత ఫోటోలను కొత్తగా వైరల్ చేశారు.. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి గోవుల పాలిటిక్స్కు తెరలేపారు. వెంటనే టీటీడీ అలర్ట్ అయింది. గోవులు చనిపోలేదని క్లారిటీ ఇచ్చింది. భూమనపై కేసు కూడా పెట్టింది. టీడీపీ సైతం రంగంలోకి దిగింది. గురువారం, ఉదయం 10 గంటలకు గోశాలకు రా.. లైవ్లో చూస్కుందాం అంటూ భూమనకు టీడీపీ సవాల్ చేసింది. కరుణాకర్‌రెడ్డి సైతం అందుకు సై అన్నారు.


2లో

## రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి
# సమస్య తలెత్తవద్దు : సీఎస్


2లో

ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.


## కొల్లేరు వాసులకు సుప్రీంలో ఊరట

- భూముల వివాదంపై 12 వారాల్లో నివేదిక ఇవ్వాలిని ఆదేశం

కొల్లేరు వాసులకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే నమ్మకం పెరుగుతుంది. కొల్లేరు ప్రాంత జిరాయితీ భూముల యజమానులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది.


2లో

## అంతా ఇంతే!




ఈ నేతల ఆస్తులను తిరుమల వెంకన్నకు సమర్పిద్దాం సార్!

## ఎస్సీ వర్గీకరణపై
# ఆర్డినెన్స్ జారీ


2లో

- నేటి నుంచి అమలు
- సీఎం, సీఎస్‌లకు కృతజ్ఞతలు తెలిపిన కృష్ణ మాదిగ

ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ ను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి నేడు ఉత్తర్వులు ఇచ్చారు.

# ప్రధాని మోడీ ఏపీ పర్యటన

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కొత్త టెండర్లకు సంబంధించిన పనులు, మోడీ చేతులు మీదుగా ప్రారంభం

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రాబోతున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆయన పర్యటన షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని అయిన అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేయనుంది.


2లో

### జాబ్ మేళా క్యాలెండర్-2025 ఆవిష్కరించిన
## ఎంపి కేశినేని, ఎమ్మెల్యే వసంత

ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువ కులకు అవకాశాలను అందిపు చ్చుకుని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరి ఉద్యోగ అవకా శం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎంపి ఆకాంక్షించారు.


2లో

### రామ్మోహన్ అంకితభావం, కృషికి
# లభించిన గౌరవం

యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్‌కి అభినందనలు


2లో

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) యంగ్ గ్లోబల్ లీడర్ (వైజీఎల్)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
18 ఏప్రిల్ 2025




# చెంబుడు నీళ్ళు, గుప్పెడు మట్టి, ఇదే అమరావతికి ప్రధాని చేసిన సాయం

స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చెంబేడు నీళ్ళు, గుప్పెడు మట్టి ఇదే అమరావతికి ప్రధాని మోడీ చేసిన సహాయమని పీసీసీ అధినేత షర్మిల్ అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారు. ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారన్నారు. చివరికి ఆత్మగౌరవం అమరావతిని మోడీ శంకుస్థాపనల ప్రాజెక్ట్ కింద మార్చేశారని విమర్శించారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని, రాష్ట్రానికి చేసింది ద్రోహమన్నారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ.15వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటన్నారు. నిజంగా అమరావతిపై మోడీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా ? రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా ? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా ? అని ప్రశ్నించారు. 3డి గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా ? గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా ? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు ? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు ఎందుకు ? ఢిల్లీనీ మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా ? ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే. పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటు సెయిల్ లో విలీనంతో పాటు, కడప స్టీల్,వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి.

# గోశాల గొడవలో హైటెన్షన్

- అటు వైసీపీ - ఇటు టీడీపీ సై అంటే సై
- ఎస్కార్టులతో ఎమ్మెల్యేలకు పోలీసులు అనుమతులు
- గోశాలకు రావాలంటూ భూమనకు టీడీపీ ఎమ్మెల్యేలు ఫోన్
- తనని అడ్డుకుంటున్నారంటూ భూమన నిరసన
- ఎంపి నేరుగా వచ్చినప్పుడు మీకే మైందని ఎమ్మెల్యేల నిలదీత
- తామెవరినీ అడ్డుకోలేదని, భూమన మందీ మార్బలంతో వస్తామంటే నిలువరించామన్న ఎస్పీ

తిరుమల : అంతన్నారు.. ఇంతన్నారు.. గోశాలలో వందలాది గోవులు చనిపోతున్నాయన్నారు.. పాత ఫోటోలను కొత్తగా వైరల్ చేశారు.. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి గోవుల పాలిటిక్స్కు తెరలేపారు. వెంటనే టీటీడీ అలర్ట్ అయింది. గోవులు చనిపోలేదని క్లారిటీ ఇచ్చింది. భూమనపై కేసు కూడా పెట్టింది. టీడీపీ సైతం రంగంలోకి దిగింది. గురువారం, ఉదయం 10 గంటలకు గోశాలకు రా.. లైవ్లో చూస్కుందాం అంటూ భూమనకు టీడీపీ సవాల్ చేసింది. కరుణాకర్రెడ్డి సైతం అందుకు సై అన్నారు. ఇక ఆ ముహూర్తం రానే వచ్చింది. తిరుపతిలో రచ్చ రచ్చ జరిగింది. గోశాల గొడవ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

**ఉదయం నుంచే హైటెన్షన్**

తిరుమల గోశాల చుట్టూ ఏపీ రాజకీయం వేడెక్కింది. సవాళ్లు, ప్రతిసవాళ్లతో పంతం నీదా నాదా సై అన్నట్టు సాగుతోంది. సవాళ్లలో భాగంగా గురువారం ఉదయానికల్లా గోశాల దగ్గరకు కూటమి పార్టీల ఎమ్మెల్యేలు చేరుకున్నారు.



భూమన కరుణాకర్రెడ్డి కోసం వెయిటింగ్ అంటూ రెడీగా ఉన్నారు.

**రోడ్డుపై భూమన నిరసన**

అటు, గోశాలకు వెళ్లేందుకు మందీమార్బలంతో సిద్ధమయ్యారు భూమన కరుణాకర్రెడ్డి. ఎంపీ గురుమూర్తితో కలిసి ర్యాలీగా బయల్దేరిన భూమనను పోలీసులు అడ్డుకున్నారు. నేతలు, కార్యకర్తలతో వెళ్లి శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు. గన్మెన్లను తీసుకొని సింగిల్గానే వెళ్లాలని కరుణాకర్రెడ్డికి పోలీసులు సూచించారు. ఆ సమయంలో పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల తీరుకు నిరసనగా నడిరోడ్డుపై పడుకుని భూమన కరుణాకర్రెడ్డి నిరసన తెలిపారు. భూమనకు మద్దతుగా మాజీ మంత్రి రోజా, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అక్కడకు చేరుకోవడంతో హైటెన్షన్ హైటెన్ష్ వాతావరణం నెలకొంది.

**ఎంపీ గురుమూర్తి ఒక్కరే వచ్చి..**

అదే సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. భద్రత కల్పిస్తాం గోశాలకు రావాలంటూ.. భూమనకు టీడీపీ ఎమ్మెల్యేలు పులివర్తి, బొజ్జల ఫోన్ చేశారు. ఎస్కార్ట్ కల్పిస్తే వస్తానని భూమన చెప్పారు. కట్ చేస్తే.. 10 నిమిషాల తర్వాత గోశాల దగ్గరికి తిరుపతి ఎంపీ గురుమూర్తి ఒక్కరే వచ్చారు. భూమనను పోలీసులు రానివ్వడం లేదని.. తానే గోడ దూకి వచ్చానన్న ఎంపీ గురుమూర్తి అన్నారు. కారులో వస్తే గోడ దూకి ఎలా వస్తావంటూ.. గురుమూర్తిని కూటమి ఎమ్మెల్యేలు నిలదీశారు. కూటమి పార్టీ ఎమ్మెల్యేలు, గురుమూర్తి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. కూటమి ఎమ్మెల్యేలు గట్టిగా ప్రశ్నించడంతో కాసేపటికే వైసీపీ ఎంపీ గురుమూర్తి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మధ్యాహ్నం తర్వాత కూడా రచ్చ కంటిన్యూ అయింది.



**గురుమూర్తిలానే భూమన రావొచ్చుగా?**

అడ్డుకున్నారనే సాకుతో భూమన కరుణాకర్రెడ్డి గోశాల గొడవ నుంచి పారిపోయారని టీడీపీ విమర్శిస్తోంది. ఎంపీ గురుమూర్తి వచ్చినట్టే.. భూమన కూడా రావొచ్చుగా అని ప్రశ్నిస్తోంది. ఆవులు చనిపోయాయని దుష్ప్రచారం చేసి.. తీరా గోశాలకు రమ్మనే సరికి పొలిటికల్ ట్రిక్కులతో తప్పించుకుంటున్నారని మండిపడుతున్నారు.

**భూమన మళ్లీ ప్రెస్మీట్ పెట్టి..**

కట్ చేస్తే.. భూమన కరుణాకర్రెడ్డి ప్రెస్మీట్లో ప్రత్యక్షమయ్యారు. తాను గోశాలకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. ఐదుగురికి పర్మిషన్ ఇస్తే తాను ఇప్పుడైనా రావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తనకు సవాల్ విసిరిన టీడీపీ స్టేట్ చీఫ్ తోకముడిచారని భూమన విమర్శించారు.

**హోంమంత్రి అనిత రియాక్షన్..**

మరోవైపు, తిరుపతి ఘటనలో ఎవరినీ నిర్బంధించలేదని హోంమంత్రి అనిత తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరినీ హౌజ్ అరెస్ట్ చేయలేదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఏ కార్యక్రమానికి వచ్చినా.. టీడీపీ నేతలను హౌజ్ అరెస్ట్ చేసేవారని.. ఇంటి దగ్గర పోలీసులను పెట్టేవారని గుర్తు చేశారు.

## రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన గౌరవం

### యంగ్ గ్లోబల్ లీడర్గా ఎంపికైన రామ్మోహన్కి అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) యంగ్ గ్లోబల్ లీడర్ (వైజీఎల్)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై యంగ్ గ్లోబల్ లీడర్గా గుర్తింపు పొందడం తెలుగువారందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

# ప్రధాని మోడీ ఏపీ పర్యటన

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కొత్త టెండర్లకు సంబంధించిన పనుల మోడీ చేతులు మీదుగా ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రాబోతున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆయన పర్యటన షెడ్యూల్ ను ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని అయిన అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేయనుంది. ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు నరేంద్ర మోడీ మే రెండవ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుండి బయలుదేరి ప్రధాని మోదీ అమరావతికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు రాజధాని పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ భారీ బహిరంగ సభ కోసం ఇప్పటినుంచే ఏర్పాట్లను మొదలుపెడుతుంది. సభకు భారీ ప్లాన్ అమరావతి సచివాలయం వెనుక భాగంలో బహిరంగ సభ వేదికను ఇప్పటికే ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వం అక్కడినుండే రాజధాని అమరావతి పున ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఇక భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో జన సమీకరణకు కూడా పక్క ప్లాన్ తో ముందుకు వెళుతుంది. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు వచ్చేలాగా ఏర్పాట్లు చేస్తున్నారు. నరేంద్ర మోడీ పర్యటనకు నోడల్ అధికారిగా వీర పాండ్యన్ ఇప్పటికే ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రుల కమిటీని నియమించి పనులను పురమాయించారు చంద్రబాబు. అమరావతి పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి మొత్తం ఐదు లక్షల మంది ప్రజలు హాజరవుతారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు నోడల్ అధికారిగా వీర పాండ్యన్ ఉన్నారు. ఆయన ఈ మేరకు సిఎస్ విజయానంద్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణానికి వెళ్లేందుకు రోడ్లు ఈ కార్యక్రమానికి ప్రముఖులు, ప్రజలు హాజరు కావడానికి ఎక్కడా రాకపోకలకు అవాంతరం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి వెళ్లడానికి 9 రోడ్లను గుర్తించి, వాటిని సిద్ధం చేస్తున్నారు.

# కొల్లేరు వాసులకు సుప్రీంలో ఊరట

- భూముల వివాదంపై 12 వారాల్లో నివేదిక ఇవ్వాలిని ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొల్లేరు వాసులకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే నమ్మకం పెరుగుతుంది. కొల్లేరు ప్రాంత జిరాయితీ భూముల యజమానులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. అనంత్రం కొల్లేరు వివాదానికి కారణ మవుతున్న అంశాలపై 12 వారాల్లో నివేదిక ఇవ్వాలని కేంద్ర సాధికార సంస్థకు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీంతో దశాబ్దాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్య లకి పరిష్కారం దొరుకుతుందనే ఆశతో కొల్లేరు వాసులు ఉన్నారు. కొల్లేరు ప్రాంతంలో 5వ కాంటూరు పరిధిలో ఉన్న ఆక్రమణలు తొలగించి సరస్సు సరిహద్దులు నిర్ధారించాలంటూ 2008లో సుప్రీం ఆదేశించినా.. అమలు చేయకపోవడంతో కాకినాడకు చెందిన మృత్యుంజ యరావు అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో ఎలాంటి ఆక్రమణలు, సహజ సిద్ధ నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు ఉండరాదని.. కొల్లేరులో ఉన్న వాస్తవ పరిస్థితులను నివేదిక ఇవ్వాలంటూ గత ఏడాది డిసెంబర్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ.. 2006 తర్వాత ఆక్రమణలూ తొలగించామని, తిరిగి ఆక్రమణలు చోటు చేసుకోవడంతో వాటిని తొలగించే పనిలో ఉన్నట్టుగా స్పష్టం చేసింది. ఇదే సమయంలో +5 కాంటూరు పరిధికంటే అదనంగా భూములు ధ్వంసం చేశారని, ప్రైవేటు, జిరాయితీ భూము లకు పరిహారం చెల్లించకుండానే ధ్వంసం చేశారని భూ యజమానులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇంప్లీడ్ పిటిషన్పై జస్టిస్ బీఆర్గవాయి, జస్టిస్ ఏజీ మసీహ్లతో కూడిన ధర్మాసనం నేడు విచారణ జరిపింది. కొల్లేరులో క్షేత్రస్థాయి పరిస్థితి ఏంటి?, +5 కాంటూర్ పరిధిలో జిరాయితీ భూములు ఉన్నాయా?, కొల్లేరును వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా ప్రకటించినప్పుడు దాని పరిధిలోకి వచ్చే ప్రైవేటు జిరాయితీ భూముల హక్కులను చట్టపరంగా నిర్ధారించారా? లేదా? అన్నదానిపై 12 వారాల్లోపు నివేదికఇవ్వాలని కేంద్ర సాధికార సంస్థకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ 12 వారాలకు వాయిదా వేసింది. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కొల్లేరు గ్రామాల ప్రజలకు ఊరట లభించినట్లు అయింది. దశాబ్దాల కాలంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. కొల్లేరును వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా ప్రకటించినప్పుడు దాని పరిధిలోకి వచ్చే ప్రైవేటు జిరాయితీ భూముల హక్కులను చట్టపరంగా నిర్ధారించారా? లేదా? అనే విషయంపై లోతైన అధ్యయనం జరిగితే అక్కడ నష్టపోయిన జిరాయితీ భూముల సాగుదారులకు, ప్రైవేటు భూముల యజమానులకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఉన్నారు

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తవద్దు : సీఎస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళిక,స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు.అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ,మరమ్మత్తులు,తాగునీటి చెరువులను నీటితో నింపడం,చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో వాటిపై స్పందించి తక్షణం పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు.అదే విధంగా తాగునీటికి సంబంధించి పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రస్సల్ సిస్టమ్(పిజిఆర్ఎస్),వివిధ ప్రసార మాధ్యమాలు,కరువు మానిటరింగ్ సెల్,కాంటాక్ట్ సెంటర్ టోల్-ఫ్రీ నంబర్ -1902 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి వాటిని సకాలంలో పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లోను ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుని కాలువలకు అడ్డుకట్ట వేసి చెరుకువులకు నీటిని మళ్ళించి వాటిని పూర్తిగా నీటితో నింపాలని అన్నారు.భూగర్భ జల ఆధారిత ప్రాంతాల్లో బోర్ బావులను ఫ్లష్ చేయడం,లోతు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.చేతి పంపులు,పవర్ బోర్ లకు తక్షణ మరమ్మత్తులు నిర్వహించి అవి సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు.ఇదే సమయంలో అన్నిమంచినీటి పంపిణీ లైన్లు,పంపింగ్ మెయిన్లను పూర్తిగా తనిఖీ చేసి నీటి లీకేజీలను అరికట్టాలని,విద్యుత్ అంతరాయం కలిగితే నీటి సరఫరాలో ఆటంకం కలగకుండా స్టాండ్ పై జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీటికి ఇబ్బంది గల ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రతి పట్టణ స్థానిక సంస్థలోను తాగునీటికి సంబంధించి ప్రజల నుండి



ఫిర్యాదులు స్వీకరించి సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల సెల్ ను ఏర్పాటు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అంతేగాక ధాతలు,ఇతర సంస్థల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.నీటి కాలుష్యం వల్ల వ్యాధులు ప్రభల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. అనంతరం స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ఆయన సమీక్షిస్తూ ప్రతినెలా స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా కార్యాలయాలు,పరిసరాలన్నిటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు.ముఖ్యంగా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల(ఇ-వేస్ట్)సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని దీనిపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు.ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-వ్యర్థాల సేకరణపై శిక్షణ ఇవ్వాలని తద్వారా ఈ-వ్యర్థాలను అన్ని విభాగాలలో గుర్తించి వాటిని సక్రమంగా పారవేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వారానికి ఒకసారి ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని చెప్పారు.ఈ-వ్యర్థాల ప్రాసెసింగ్పై సాంకేతిక సహకారాన్ని అందించేందుకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తగిన తోడ్పాటును అందిస్తారని తెలిపారు.ఈ-వ్యర్థాలను ఎక్కడిపడితే అక్కడ పారవేయడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, కరపత్రాలు,ప్రకటనలు,సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేసి ప్రజలకు అవగాహన కలిగించాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.ఈవీడియో సమావేశంలో జిఎడి ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా,ఎండి ఎపిఐఐసి,పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా వర్చువల్ గా వివిధ జిల్లాల కలక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యులకు ఐడీ కార్డులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి ఐ.డి. కార్డులు అందించే కార్యక్రమం కేంద్ర కార్యాలయం నుంచి ప్రారంభం కానున్నది. క్రియా వాలంటీర్ల ద్వారా ఈ కార్డుల పంపిణీ జరుగుతుంది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి 60 బృందాలు ఈ పనిని ప్రారంభించాయి. విడతల వారీగా, ప్రాంతాల వారీగా క్రియా వాలంటీర్లకు ఈ కార్డులను కేంద్ర కార్యాలయ బృందాలు అందజేస్తాయి. మీ నియోజకవర్గం పరిధిలో ఈ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం అయ్యేలా సహకరించాలని ఇంఛార్జులు, పీఓసీలకు పార్టీ కోరింది.. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐ.డి. కార్డు అందేలా కృషి చేయాలని కోరింది.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ ను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి నేడు ఉత్తర్వులు ఇచ్చారు. కాగా,ఈ బిల్లు నేటి నుంచి అమలు కానున్న సందర్భంగా మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎపి ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి విజయానంద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్ను కేటాయించారు. ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు. మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు. మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించారు. ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హొలేయ, హొలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

### జాబ్ మేళా క్యాలెండర్-2025 ఆవిష్కరించిన

## ఎంపి కేశినేని, ఎమ్మెల్యే వసంత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి.ఆర్.డి.ఎ - సీడాప్ సంయుక్తంగా 2025 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో నిర్వహించనున్న జాబ్ మేళాల తేదీలు, నిర్వహించే ప్రదేశాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ నోడల్ ఆఫీసర్ ఎ.ఎన్.వి.నాంచారరావు, డిస్ట్రిక్ ఎంప్లామెంట్ ఆఫీసర్ వై.ఎస్.బ్రహ్మం, ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డి.ఎస్.డి.వో) ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఎ.డి.ఎస్.డి.వో దుర్గాప్రసాద్, సిడాప్ జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత పాల్గొన్నారు.

## దాల్మియా సిమెంట్స్కు ఈడీ భారీ షాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. దశాబ్దానికి పైగా దర్యాప్తు జరుగుతున్న ఈ కేసుల్లో ఈడీ, సీబీఐ నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వేగం పెంచాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న దాల్మియా సిమెంట్స్ కు ఈడీ భారీ షాకిచ్చింది. దీంతో రాబోయే రోజుల్లో ఎలాంటి పరిమాణాలు చోటు చేసుకోబోతున్నాయనే టెన్షన్ నెలకొంది. గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో కడప జిల్లాలోని 417 హెక్టార్ల సున్నపురాయి గనుల్ని దాల్మియా సిమెంట్స్ కు లీజుకు అప్పగించింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నట్లు సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ లీజులు పొందేందుకు అప్పట్లో దాల్మియా సిమెంట్స్ జగన్ సాయం తీసుకున్నట్లు సీబీఐ ఆరోపిస్తోంది. దీనిపై ఇప్పటికే ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో దాల్మియా సిమెంట్స్ కు చెందిన రూ.793 కోట్ల విలువైన ఆస్తుల్ని ఇవాళ ఈడీ అటాచ్ చేసింది. దాల్మియా సిమెంట్స్ అప్పట్లో జగన్ కు ఈ లీజు ఇప్పించినందుకు ప్రతిఫలంగా రూ.150 కోట్ల ముడుపులు చెల్లించినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇందులో దాల్మియా సిమెంట్స్ మరో సంస్థ రఘురామ్ సిమెంట్స్ లో 95 కోట్ల విలువ చేసే షేర్లతో పాటు 55 కోట్లు హవాలా మార్గాల్లో జగన్ కు చెల్లించినట్లు అభియోగాల్లో తెలిపింది. దీంతో మనీలాండరింగ్ కింద ఈడీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ దాల్మియా సిమెంట్స్ ఆస్తుల్ని అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు భేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు. గురువారం ఉదయం తూకివాకం నందలి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) ను పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పరిశీలించగా సదరు ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేశన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల గురించి ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, జే.నివాస్, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య పలు అంశాలు వివరించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా సుస్థిర వ్యవస్థ ఏర్పాటుతో చెత్త నుండి సంపద తయారీ విధానంపై వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు.



# రాజధానిలో భారీ నిర్మాణాలు

● జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశం
● వివిధ శాఖల అధికారులతో సమీక్ష

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు , అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ప్రత్యేక అధికారి మరియు సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు ఆదేశించారు.
గురువారం కలక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జిల్లా ప్రత్యేక అధికారి సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి సీఆర్డీఏ పరిధిలో నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మరియు సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన కొలువుదీరే సచివాలయం , విభాగాధిపతుల కార్యాలయాలు , ఇతర విభాగాలు పనుల పున:ప్రారంభం కానున్న దృష్ట్యా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సీఆర్డీఏ పరిధిలో చేపట్టనున్న నిర్మాణాలకు వచ్చే కార్మికులకు భద్రత ఏర్పాట్లు చేపట్టాలని , ఆసాంఘీక శక్తుల నుండి కార్మికులకు రక్షణ కల్పించే విధంగా పోలీసు శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అనుకోని సంఘటనలు జరిగినపుడు వైద్యులను , అంబులెన్స్ , మందులు అందుబాటులో వుంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. రాజధాని పరిధిలో వున్న పీహెచ్సీ ని 30 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేయడం జరిగిందని , కార్మికులకు అవసరమైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి కమిషనర్ కు తెలిపారు. నిర్మాణ పనులకు కార్మికులు కుటుంబాలతో పనులకు వస్తారు కాబట్టి వారి కుటుంబాలలోని చదువుకునే పిల్లలను దగ్గరి లోని స్కూల్స్ లలో , పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ పీడీ , డిఇఓ కి సూచించారు. నిర్మాణ రంగానికి సంబంధించి కాంట్రాక్టర్ల నియామకం ప్రభుత్వ నిబంధనల మేరకు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల మేర భవన నిర్మాణాలు చేపట్టాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణం జరిగే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రాజధాని నిర్మాణానికి బయటి ప్రాంతాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో వస్తున్నందున లా అండ్ ఆర్డర్ చక్కగా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# విద్యుత్ బిల్లులు పెరిగినట్లు అసత్య ప్రచారం

● ఉయ్యూరులో 33/11 కే వీ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి ● వైసీపీ పెంచిన విద్యుత్ ఛార్జీలే ప్రజలపై పెనుభారంగా మారాయి ● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి చార్జీలు పెంచలేదు
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



పెనమలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకు విద్యుత్ చార్జీలను తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది గాని, విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. వైసీపీ అధికారిక పత్రిక సాక్షి కూటమి ప్రభుత్వం పై బురద జల్లే విధంగా విద్యుత్ చార్జీల విషయంలో అసత్య ప్రచారం చేస్తుందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెంచిన విద్యుత్ చార్జీలనే ప్రజలు నేటికీ పెను భారంగా మోస్తున్నారని మంత్రి వివరించారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం లోని ఉయ్యూరులోని టిడ్కో గృహ సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33 /11 కెవి సబ్ స్టేషన్ ను మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో పాటు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజానీకానికి నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కొత్త సబ్ స్టేషన్ లను అందుబాటులోకి తీసుకొని వస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక అవసరాలకు, పోర్ట్ పనులకు అనుకూలంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ తగు చర్యలను తీసుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో 132 కెవి సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. ఈ రెండు పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే అన్నదాతలకు పగటిపూటే నిరంతరాయ విద్యుత్ అందించే అవకాశం ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. పీఎం సూర్య ఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీలను తగ్గించుకోవడంతో పాటు వినియోగదారుడే, ఉత్పత్తిదారునిగా మారవచ్చని మంత్రి గొట్టిపాటి పిలువునిచ్చారు.
గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కొంతమంది వైసిపి నాయకులు పనిగట్టుకుని మరి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పినా కానీ ఆ పార్టీ నాయకుల తీరు మారలేదని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుంటే, ఉన్న పెన్షన్లను తొలగిస్తున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ అనుకూల ప్రాంతమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచితే, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడిదారులను భయపెట్టి రాష్ట్రం నుంచి తరిమేసినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. అయితే కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపి పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రాయలసీమ తర్వాత ప్రకాశం జిల్లా అత్యంత అందమైన ప్రదేశంగా మారిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు.

# హజ్ యాత్రకు వెళ్లేవారికి సమస్యలు లేకుండా చూస్తా

రాష్ట్ర హజ్ కమిటి ఛైర్మన్ హాజి షేక్ హసన్ బాష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర హజ్ కమిటి ఛైర్మన్ గా నియమితులైన హాజి షేక్ హసన్ బాష ముఖ్యమంత్రి నారా చంద్రబాబునను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. . హజ్ కమిటి ఛైర్మన్ గా నియమించినందుకు ముఖ్య మంత్రికి .ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... హజ్ కమిటి ఛైర్మన్ గా బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మీరు సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తారని మాకు మీ మీద నమ్మకం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసినవారికి తప్పక న్యాయం జరుగుతుందని చెప్పారు.
పార్టీలో సుదీర్ఘ కాలంగా మీరు పనిచేసిన గుర్తింపుకు ఫలితంగా మీకు ఒక మంచి పదవి ఇచ్చాము అని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన మీకు సముచిత స్థానం కల్పించామన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీకి కీర్తి ప్రతిష్టలు పెంచుతానని హాజీ హసన్ బాష అన్నారు. ప్రతియేట హజ్ యాత్రకు సోదర సోదరీమణులు అధికసంఖ్యలో సౌదీ అరేబియాకు వెళ్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకునేందుకు తనవంతు కృషి చేస్తానని హసన్ బాష అన్నారు. ముస్లింల భవిష్యత్తుకు చంద్రబాబు సువర్ణ అవకాశాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడైన మంత్రి లోకేష్, మరియు మంత్రి పవన్ కల్యాణ్ కి హాజీ హసన్ బాష ధన్యవాదాలు తెలిపారు.

# పేద విద్యార్థులకు అండగా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

● ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది
● తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటర్ మీడియట్లో మంత్రి నారా లోకేష్ కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన సంస్కరణల వల్లే ఉత్తమ ఫలితాలొచ్చాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. మైలవరం మండలం వెదురుబీడెం విద్యార్థిని భూక్యా హరిణి వారి తల్లిదండ్రులను గొల్లపూడి కార్యాలయంలో దేవినేని ఉమా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాట్లాడుతూ, పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు గుర్తు చేశారు.. మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించారని తెలిపారు. విద్యాశాఖలో జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేయనున్నదని చెప్పారు. బైపీసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 978/1000 వచ్చిన హరిణిని వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందుతానని కలలో కూడా ఊహించలేదని హరిణి దేవినేని ఉమాతో అన్నారు. గైనకాలజిస్ట్ కావాలనేది తన లక్ష్యమని ఆమె తెలిపారు.

# టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతల యత్నం : టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం ఫైర్..

తిరుపతి: టీటీడీ ఎస్వీ గోశాల వ్యవహారంపై పొలిటికల్ హీట్ పెరిగింది.. పాలక, ప్రతిపక్షాలు సవాళ్లు, ప్రతిసవాళ్లతో తిరుపతిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. అయితే, ఈ వ్యవహారంపై స్పందించిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డి.. వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులను నిర్వీర్యం చేసి.. పాలక మండలిని అవమానకరంగా దూషించాలని తిరుపతి తిరుమలలో అదేపనిగా చేస్తున్నారు. ఏదైనా ఒక మంచి కార్యక్రమం వస్తే దాన్ని అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు.. కొత్త కార్యక్రమాలను ఇంకా బాగా చేసేందుకు సలహాలు సూచనలు ఇవ్వడం లేదు.. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు ఇవ్వరు.. కానీ, ఏదో ఒక బురద చల్లి.. వాతావరణాన్ని కలుషితం చేసేందుకే వైసీపీ నేతలు పనిచేస్తున్నారు.. బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకమైన నిందలు వేశారు.. ముక్కోటి ఏకాదశి నాడు మరో రకంగా చేశారు.. ఒంటిమిట్టలో గతంలో ఎన్నడూ లేనంత విధంగా కోదండ రామస్వామి కళ్యాణాన్ని చేస్తుంటే గోశాల గురించి మాట్లాడుతున్నారు.. ఇవన్నీ చూస్తుంటే వైసీపీ నాయకులకు ఈ ప్రభుత్వం మీద నిందలు మోపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది అని మండిపడ్డారు.సీపీఐ జాతీయ నేత నారాయణ గోశాలను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు.. టిటిడి పాలకవర్గం గోవులను సంరక్షిస్తోందని చెప్పారు.. అయినా వైసీపీ నేతలకు తృప్తి లేదు అన్నారు మంత్రి ఆనం.. ఇవాళ సవాళ్లు విసురుతున్నారు.. ఎక్కడైనా కొన్ని సహజ మరణాలు ఉంటాయి.. వీటిని కూడా పాలకమండలికి భూమన కరుణాకర్ రెడ్డి లాంటి నాస్తికుడు ఆపాదించడం సరికాదు.. ఆయన రెండుసార్లు టిటిడి ఛైర్మన్ గా చేశారు.. అప్పట్లో టీటీడీ దోపిడీ గురైంది.. అప్పట్లో వందల కోట్ల రూపాయల టీటీడీ నిధులను సి.సి.రోడ్ల కోసం వాడారు.. గోశాలలో నోరులేని జీవాలు ఉన్నాయి. మనందరం నిత్యం కొలిచే జీవి గోవు.. హిందూ సమాజం హిందూ సంప్రదాయాలు.. సనాతన ధర్మం .. వైదిక పండితుల మీద అసలు కరుణాకర్ రెడ్డికి అవగాహన లేదని ఫైర్ అయ్యారు.. కరుణాకర్ రెడ్డి కుటుంబంలో కూడా ఇతర మతాలకు చెందిన కార్యక్రమాలు చేస్తారు.. ఆ మతం మీద వాళ్ళకి నమ్మకం.. అవగాహన ఉందన్న ఆయన.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలనూ గౌరవిస్తుంది.. ఒక నాస్తికుడు వచ్చి గోవు గురించి మాట్లాడేందుకు సిగ్గు పడాలి.. గోశాలలో ఎలాంటి తప్పిదం జరగడం లేదు అని స్పష్టం చేశారు.. కరుణాకర్ రెడ్డి హయాంలో టీటీడీలో జరిగిన తప్పిదాల వల్లే వైసీపీ వాళ్లు మట్టి కొట్టుకుపోయారు.. పునాదులు కదిలిపోయాయి.. టీటీడీని దారి దోపిడి దొంగలు లాగా దోచుకున్నారు.. ఏడుకొండలు కాదు రెండు కొండలు అన్నారు వెంకటేశ్వర స్వామిని నల్లబండ అన్నారు.. కరుణాకర్ రెడ్డి నిజమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైతే తొలిమెట్టు మీద తలవంచి తప్పు చేశానని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి రేపు (ఏప్రిల్ 18)న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే ఈరోజు విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది.గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు దుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్‌ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటుంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి రేపు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం



కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవాక్కైన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి.

# పోలవరం ప్రాజెక్టులో రెండో రోజూ కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

పాల్గన్న కేంద్ర బృందం సభ్యులు, జలవనరుల శాఖ అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గురువారం కేంద్ర నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలను చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్ధార్ధ్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాల్లోని మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానిక లేబరేటరీతోపాటు మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించనున్నారు. ఫలితాలను ఆధారంగా చేసుకుని పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ వి.నిర్మల, ఈఈ డి శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తరలివచ్చిన అర్జీదారులు

అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా జిల్లా నాగాయలంక మండలానికి చెందిన కొక్కిలిగడ్డ ఏడుకొండలు గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చి సమస్యను పరిష్కరించమని కోరారు... తన కూతురికి చెందిన ఐదు ఎకరాల భూమిలోని వరి పంటను మెండు లక్ష్మీనారాయణ, కొక్కిలిగడ్డ మహాలక్ష్ముడు కోసుకెళ్లారని.. దీనిపై పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. వారు తమను చంపేందుకు యత్నిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు పంట నష్టపరిహారంతో పాటు.. ప్రాణ రక్షణ కల్పించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లను కోరారు.. అర్జీలు స్వీకరించిన నేతలు అధికార్లతో ఫోన్లలో మాట్లాడి.. సమస్యలను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. కడప జిల్లా కలసపాడు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన పిట్టం అనురాధ విజ్ఞప్తి చేస్తూ.. దామిరెడ్డి రోశిరెడ్డి అనే వ్యక్తి తన వద్ద రూ. 36,15,000 లు తీసుకొని తిరిగి ఇవ్వమంటే తమనే బెదిరిస్తున్నాడని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను చంపేదుకు వెంబడిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె అభ్యర్థించింది. తమకు పూర్వికుల నుండి వస్తున్న పొలాన్ని ఎండోమెంట్ వారిదని.. ఎటువంటి ఆధారాలు లేకుండా తమ భూములను నిషేధిత జాబితాలో చేర్చారని.. దీనిపై విచారించి తమ సమస్యను పరిష్కరించాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన చివుకుల హనుమయ్య శాస్త్రి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలానికి చెందిన గొల్లపూడి సీతారాం విజ్ఞప్తి చేస్తూ.. తర తరాలుగా తమ స్వాధీనంలో ఉంటూ.. అనుభవిస్తున్న తమ పొలంను గతం ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా 22%ఏ% లో పెట్టారని.. దాన్ని సరిచేసి తమకు పాస్ పుస్తకాలు ఇప్పించాలని అర్జీ ఇచ్చారు. పల్నాడు జిల్లా నర్సరావు పేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోనుగుంట్ల రాజశేఖర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని సర్వే చేయిచి హద్దులు నిర్ణయించి తమ వద్ద ఉన్న దస్తావేజుల ప్రకారం భూమిని అడంగల్ లో నమోదు చేయాలని విన్నవించారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం గిరినగర్ కు చెందిన వినయ్ కుమార్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వం తమకు ఇచ్చి గత 30 సంవత్సరాలనుండి తమ స్వాధీనంలో ఉన్న భూమికిలో రికార్డులు మార్చి.. అగ్ర కులస్తుల వ్యక్తి పేరుమీదకు మార్చారని.. దయ చేసి తమ వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
కడప జిల్లా కలశపాడు మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాకల వెంకట సుభానయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వృద్ధురాలైన తన భార్య ఇంట్లో ఉండగా.. లైన్ మెన్ తమ ఇంటికి వచ్చి మరో మీటర్ బిగిస్తామని చెప్పి తమ ఇంట్లోని కరెంట్ మీటర్ పీక్కు వెళ్లి సంత్సరం గడుస్తున్నా.. ఇంతవరకు మళ్లీ బిగించలేదని.. వెంటనే అధికారులు మీటర్ బిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి ధనలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు ప్రకాశం జిల్లా కొనకణమిట్ల మండలం వెలిగండ్ల గ్రామంలో భూమి ఉందని.. దాన్ని తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటే మరొకరు ఆ భూమిలోకి వచ్చి తమదని దౌర్జన్యం చేస్తున్నారని.. దీనిపై తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపై పడుకుని భూమన డ్రామా

● గోశాలకు గుంపులుగా రావద్దన్న పోలీసులు
● శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని వినతి
● అందరితో కలసి వెళతానంటూ భూమాన భీషణలు

తిరుపతి: టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా తిరుపతిలో వైసీపీ నేతలు ఓవరాక్షన్ చేస్తున్నారు. ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించినప్పటికీ ఆయన నాటకాలు ఆగడంలేదు. రోడ్డుపై పడుకుని డ్రామా చేస్తున్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు.
**టీడీపీ ఛాలెంజ్‌పై స్పందించా.. :** టీడీపీ నేతల ఛాలెంజ్‌పై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. టీటీడీ గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.
దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు. కాగా టీటీడీ గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గోశాలలో ఘోరాలు జరుగుతున్నాయంటూ గొంతు చించుకున్న ఫ్యాన్ పార్టీ నేతలకు టీటీడీ స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వడంతో నోరు పెగలని పరిస్థితి. ఆవుల మృతిని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైసీపీ చివరకు అబాసుపాలైంది.

# టిటిడి సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ అభినందనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని ఏపీ శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు వెల్లడించారు. శ్రీవారి భక్తుల సేవ నిరంతరం సేవ అని, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా అందిస్తూ శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ, అంచనాల కమిటీ చేసిన పలు సూచనలను పరిగణలోకి తీసుకుని మరింత నాణ్యంగా సేవలు అందించాలని సూచించారు.వైద్య సేవలపై అభినందనలు : ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చానని, అనుకోకుండా అనారోగ్యానికి గురై తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు చాలా నాణ్యతగా, సేవాతత్వంతో అందించారని ఏపీ అంచనాల కమిటీ సభ్యులు శ్రీ పెన్మత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు.
టిటిడిలో అమలవుతున్న సేవలపై సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా,
పరిశుభ్రత, పారిశుధ్యం – తిరుమలలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందుతున్నాయన్నారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు. నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని సూచించారు.



శ్రీవారి సేవ – రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని టిటిడి ఈవో వెల్లడించారు. వివిధ విభాగాలలో నైపుణ్యం, నిపుణుల సేవలను అన్ని విభాగాలలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఈవో తెలిపారు.
అదే విధంగా తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలని, టిటిడి వసతి గృహాలలో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి చిత్ర పటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 గం.ల వరకు వినిపించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, టిటిడి ఈవో సమాధానం ఇస్తూ, ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఈవో చెప్పారు.
తిరుమలలో వసతి గదుల నిర్మాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇస్తూ, కాలం చెల్లిన భవనాల స్థానంలో కొత్త భవనాలు, మరమ్మత్తులు మినహా హైకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టలేదని వివరించారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఈవో తెలిపారు. కాషన్ డిపాజిట్ ను భక్తులకు సకాలంలో చెల్లించేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఒకరి పేరుతో వసతి గది తీసుకుని మరొకరు వచ్చి ఫేస్ రికగ్నిషన్ కోసం రావడం వల్ల చెల్లింపులో ఆలస్యం కావడం మినహా, కాషన్ డిపాజిట్ ను సంబంధిత వ్యక్తులకు సకాలంలో చెల్లింపు చేస్తున్నామన్నారు.
వైకుంఠం –1, 2 లలో భక్తులకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై సభ్యులు అడిగి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పై సభ్యులు అడిగిన సమాచారాన్ని సభ్యులకు ఈవో తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో చేస్తున్న స్వామివారి, అమ్మవారి రాతి విగ్రహాల తయారీ, పంపిణీ వివరాలను సభ్యులు అడగగా, ఈవో మాట్లాడుతూ, హిందూ ఆలయాలకు 5 అడుగుల లోపు స్వామివారు, అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అందిస్తామని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల ప్రాంతాలలో ఉచితంగా సప్లయ్ చేస్తామని ఈవో చెప్పారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి ఏపీ అంచనాల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంచనాల కమిటీ సభ్యులు శ్రీమతి భూమా అఖిలప్రియ, శ్రీ నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డా. వాల్మీకి పార్థసారథి, శ్రీ పాశిం సునీల్ కుమార్, శ్రీ ఏలూరు సాంబశివరావు, శ్రీమతి వరుదు కళ్యాణి, శ్రీ పెన్మత్స వరాహ వెంకటసూర్య నారాయణ రాజు, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సీఈ శ్రీ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తమిళ సంతకం,ఫెడరల్ స్ఫూర్తి ?

తమిళనాడు ప్రభుత్వం ప్రత్యక్షంగానే కేంద్రంతో యుద్ధం చేస్తూనే, ఇంకో వైపు ప్రతి అంశంలో తమిళ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్ణయాలు తీసుకుంటూ ఉంది. బాష విషయంలో మొన్న తమిళ రూపాయి ఇప్పుడు అయితే ఇక నుండి ప్రభుత్వ ఉత్తరువులు,సర్క్యులర్లు తమిళంలోనే ఉండాలని ప్రభుత్వం జీవో జారి చేసింది. అధికార భాషా చట్టాన్ని అమలు చేసేందుకు అన్ని కార్యకలాపాల్లోనూ తమిళాన్నే ఉపయోగించాలని స్పష్టం చేసింది. జీవోలు,సర్క్యులర్లు తమిళంలోనే జారి చేయాలని, శాఖల ప్రధాన కార్యాలయాల నుండి ఇతర కార్యాలయాలకు పంపే లేఖలు కూడా తమిళంలోనే ఉండాలని,అలాగే ప్రజల నుండి తమిళంలో వచ్చే లేఖలకు అదే భాషలో సమాధానం ఇవ్వాలని ,ప్రభుత్వ ఉద్యోగులు తమిళంలోనే సంతకం చేయాలని సూచించింది ప్రభుత్వం.'తమిళనాడు నేతల నుంచి వచ్చే లేఖల్లో ఎవరూ తమిళంలో సంతకం చేయడం లేదు. మీ భాషను గర్వకారణంగా భావిస్తే కనీసం తమిళంలో సంతకం చేయండి'అని ప్రధాని వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ జీవో రావడం విశేషం.

తమిళనాడు చరిత్రను గమనిస్తే, భాషా ఉద్యమాలు మరియు సంస్కృతి పరిరక్షణకు సంబంధించిన చరిత్రలో తమిళనాడుకి ప్రత్యేక స్థానం ఉంది. 1930లలో హిందీ భాషను బలవంతంగా అమలు చేయాలనే ప్రయత్నాలకు వ్యతిరేకంగా మొదటి భాషా ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమం 1960లలో మరింత ఉధృతమై, తమిళ ప్రజల భాషా హక్కుల కోసం పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఈ ఉద్యమాల ద్వారా తమిళ భాషను కాపాడుకోవడమే కాక, రాష్ట్ర సంస్కృతిని పరిరక్షించడంలో ప్రజలు భాగస్వామ్యం అయ్యారు.కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి ఇతర దక్షిణ భారత రాష్ట్రాల్లో కూడా తమ భాషా హక్కులను పరిరక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, తమిళనాడు మాదిరిగా పెద్ద ఎత్తున భాషా ఉద్యమాలు, నిరసనలు, రాజకీయ మార్పులు చోటు చేసుకోలేదు. ఇది తమిళనాడు యొక్క ప్రత్యేకతను సూచిస్తుంది. ద్రావిడ ఉద్యమం తమిళనాడు రాజకీయ మరియు సామాజిక దృక్పథాల ను ప్రభావితం చేసింది. ఈ ఉద్యమం హిందీ భాషను బలవంతంగా అమలు చేయడం, బ్రాహ్మణుల ఆధిక్యం వంటి అంశాలను వ్యతిరేకిం చింది. ఈ ఉద్యమం ద్వారా తమిళ ప్రజల భాషా హక్కులు, సామాజిక న్యాయం, మరియు రాజకీయ స్వతంత్రతకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ నిర్ణయం మాతృ భాషను కాపాడుకోవడంలో, రాష్ట్ర సంస్కృతిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భాష ఒక సమాజం యొక్క సంస్కృతిని, చరిత్రను, సంప్ర దాయాలను ప్రతిబింబిస్తుంది. భాషను అధికారికంగా ఉపయోగించడం ద్వారా, భాషకు గౌరవం ఇవ్వబడుతుంది మరియు భాష పరిరక్షణకు దోహదం చేస్తుంది. భాష ఒక రాష్ట్ర సంస్కృతికి మూలాధారం. భాష ద్వారా రాష్ట్ర చరిత్ర, కళలు, సాహిత్యం మరియు సంప్రదాయాలు ప్రదర్శించబడతాయి. అయితే, ఈ నిర్ణయం ఇతర భాషలను నేర్చుకోవడంలో అడ్డంకులు కలిగించకూడదు. ప్రపంచీకరణ యుగంలో, ఇతర భాషలను నేర్చుకోవడం అనివార్యం. ఇంగ్లీష్ వంటి భాషలు ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనికేషన్ కోసం అవసరం. ఇతర భాషలను నేర్చుకోవడం ద్వారా, వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలను పొందగలరు నేటి యువత. భాషల మధ్య సమన్వయంతో ముందుకు సాగడం ద్వారా, మాతృభాషను కాపాడుకోవడంలో మరియు ఇతర భాషలను నేర్చుకోవడంలో సమతుల్యత సాధించవచ్చు.

బాషా వైవిధ్యానికి రాజ్యాంగం ఇచ్చిన ప్రాధాన్యతను గమనిస్తే,ఆర్టికల్ 346 ప్రకారం, ఒక రాష్ట్రం మరియు మరొక రాష్ట్రం లేదా రాష్ట్రం మరియు కేంద్రం మధ్య కమ్యునికేషన్ కోసం కేంద్రం నిర్ణయించిన భాషను ఉపయోగించాలి. అయితే, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు ఒక భాషను కమ్యూనికేషన్ భాషగా స్వీకరించాలనుకుంటే, వారు ఆ భాషను ఉపయోగించవచ్చు. ఇది రాష్ట్రాల మధ్య భాషా స్వతంత్రతను ప్రోత్సహిస్తుంది. ఆర్టికల్ 347 ప్రకారం, ఒక రాష్ట్రంలో ఒక భాషను అధికారికంగా గుర్తించేందుకు, ఆ భాష మాట్లాడే ప్రజల నుంచి డిమాండ్ వచ్చినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ఆ భాషను అధికారికంగా గుర్తించవచ్చు. ఇది భాషా మైనారిటీల హక్కులను పరిరక్షించేందుకు, వారి భాషా గుర్తింపును ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తుంది.ఆర్టికల్ 351 ప్రకారం, కేంద్ర ప్రభుత్వం హిందీ భాషను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇది హిందీ భాషా ప్రోత్సాహానికి కేంద్రం బాధ్యతను నిర్దేశిస్తుంది, కానీ ఇతర భాషల హక్కులను ఉల్లంఘించకుండా జాగ్రత్తగా అమలు చేయాలి.

తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలను ప్రభావితం చేయవచ్చు, వారు తమ భాషా హక్కులను పరిరక్షించేందుకు, మాతృభాషను ప్రోత్సహించేందుకు ఇదే విధానాన్ని అనుసరించవచ్చు.భాషా వైవిధ్యాన్ని కాపాడుకోవడంలో సమాజం కూడా బాధ్యత వహించాలి. ప్రభుత్వం తీసుకునే చర్యలు, ప్రజల భాగస్వామ్యం, భాషా విద్యా ప్రోత్సాహం వంటి అంశాలు భాషా వైవిధ్యాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయి.

ఇదంతా ఒక కోణం.భారత దేశం సమాఖ్య (ఫెడరల్ )స్ఫూర్తితో సాగుతున్న దేశం. భిన్న మతాలు,భిన్న సంస్కృతులు,పరమత సహనం వంటివన్నీ భారతదేశంలో ఒక అంతర్భాగం. ప్రపంచమంతా సాంకేతికత సాయంతో అందరికి అందుబాటులో ఉంటున్న ఈ సందర్భంలో ఈ మాతృభాష నిర్ణయాన్ని మాత్రం బలవంతంగా రుద్దకూడదు. అలాగే నేటి యువత ఉద్యోగావకాశాల కోసం,అలాగే అభిరుచుల రీత్యా కూడా అనేక భాషలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అటువంటి తరుణంలో ఈ మాతృభాష విషయంలో స్వేచ్ఛ ఉండే వాతావరణం ఉండాలి. ఫెడరల్ స్ఫూర్తికి మాత్రం ఈ మాతృభాష ఒక సహకారిగా ఉండాలే తప్ప అవరోధం కాకూడదు.అలాగే ఈ పేరుతో మిగిలిన భాషల పట్ల నిరాదరణ కూడా మంచిది కాదు.

ఇతర దక్షిణ భారత దేశాలు కూడా ఈ విషయంలో ఒక్కటయ్యే అవకాశం ఉంది.అయితే మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంత ముఖ్యమో, పోటి ప్రపంచంలో ఇమడాలంటే మన భారత ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకుంటూ, మిగిలిన భాషలను గౌరవించడం కూడా అంతే ముఖ్యం అని గుర్తుంచుకోవాలి!



## వణుకుతున్న ప్రపంచ వాణిజ్యం!

■ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్న ట్రంప్ పన్ను విధానాలు ■ అమెరికా-చైనా మధ్య వాణిజ్యం 81% వరకు తగ్గే అవకాశం ■ ట్రంప్ టారిఫ్లతో ప్రపంచ ఆర్థిక వృద్ధి 0.3% వరకు తగ్గే ఛాన్స్ ■ 27% వరకు పెరిగిన భారతదేశపు ఉత్పత్తులు ■ డౌ జోన్స్ ఇండస్ట్రియల్ ఏవరేజ్ 1,344.50 పాయింట్లు కోల్పోయింది

తేజస్వి
హైదరాబాద్

డొనాల్డ్ ట్రంప్ విధించిన పన్ను విధానాలు ప్రపంచ వ్యాపార వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ విధానాలుఉత్పత్తి, రవాణా, రుణాలు, మరియు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో తీవ్ర అనిశ్చితిని కలిగిస్తున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు టి ఓ ) ప్రకారం, 2025లో ప్రపంచ వస్తు వాణిజ్యం 0.2% తగ్గిపోతుందని అంచనా వేయబడింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్యం 81% వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ మార్పులు ఉత్పత్తి శ్రేణులను మరియు సరఫరా గొలుసులను ప్రభావితం చేస్తున్నాయి.. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, ట్రంప్ వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 430 బిలియన్ డాలర్ల వరకు నష్టం కలిగించే అవకాశం ఉంది. ఇవి అమెరికా ,ఇతర దేశాల మధ్య టారిఫ్లు పెట్టుబడులు మరియు వాణిజ్యాన్ని తగ్గించి, ఆర్థిక వృద్ధిని మందగించగలవు.ప్రపంచ బ్యాంకు ప్రకారం, ట్రంప్ విధించిన టారిఫ్లు ప్రపంచ ఆర్థిక వృద్ధిని 0.3% వరకు తగ్గించగలవు. అమెరికా యొక్క వృద్ధి 0.9% వరకు తగ్గే అవకాశం ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు దేశాలు అధిక రుణ భారం మరియు పెట్టుబడుల లోపంతో బాధపడుతున్నాయి, ఇది వారి ఆర్థిక వ్యవస్థలను మరింత బలహీనపరుస్తుంది.

భారతదేశం అమెరికాకు ప్రధానంగా ఔషధాలు, ఆటోమొబైల్స్, రసాయనాలు, వాణిజ్య పరికరాలు వంటి ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ట్రంప్ విధించిన టారిఫ్లు భారతదేశపు ఉత్పత్తులపై 27% వరకు పెరిగాయి. ఈ చర్యలు భారతదేశపు ఎగుమతులను ప్రభావితం చేసి, ఆర్థిక వృద్ధిని మందగించగలవు.మధ్యప్రాచ్య దేశాలు ప్రధానంగా ఆయిల్ మరియు గ్యాస్ ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నాయి. ట్రంప్ విధించిన టారిఫ్లు ఆయిల్ మరియు గ్యాస్ ఉత్పత్తులపై 20% వరకు పెరిగాయి. ఈ చర్యలు మధ్యప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసి, ఆయిల్ ధరలను పెంచగలవు.యూరోపియన్ యూనియన్ దేశాలు, ముఖ్యంగా జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, అమెరికాకు ప్రధానంగా వైన్లు, పన్నీర్, స్టీల్, అల్యూమినియం వంటి ఉత్పత్తులను ఎగుమతి చేస్తాయి. ట్రంప్ విధించిన టారిఫ్లు ఈ ఉత్పత్తులపై 20% వరకు పెరిగాయి. ఈ చర్యలు యూరోపియన్ యూనియన్ దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసి, వాణిజ్య సంబంధాలను కుదించగలవు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి, ఒత్తిడి మరియు సంక్షోభ పరిస్థితులు ఏర్పడినప్పుడు, బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్లు (పన్నులు) ప్రపంచ వ్యాపార వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఈ పరిస్థితులు బ్యాంకులపై కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. 2025 ఏప్రిల్ 2న, ట్రంప్ అధ్యక్షుడు "లిబరేషన్ డే"గా ప్రకటించి, అన్ని దిగుమతులపై 10% టారిఫ్లు విధించారు. ఈ నిర్ణయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని కలిగించింది. తదుపరి రోజుల్లో, డౌ జోన్స్ ఇండస్ట్రియల్ ఏవరేజ్ 1,344.50 పాయింట్లు కోల్పోయింది, ఇది 3.22% తగ్గుదల. ఎస్ అండ్ పి 500, 176.96 పాయింట్లు కోల్పోయింది, ఇది 3.15% తగ్గుదల. ఈ చర్యలు ప్రపంచ మార్కెట్లలో తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. టారిఫ్లు విధించడం వల్ల, బ్యాంకులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వ్యాపారాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి, ఫలితంగా రుణాల తిరిగి చెల్లింపు సామర్థ్యం తగ్గుతోంది. బ్యాంకులు రిస్కును తగ్గించుకోవడానికి రుణాల మంజూరీని కఠినతరం చేస్తున్నాయి. టారిఫ్లు సరఫరా గొలుసులను విఘటించాయి, ఇది వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని ప్రభావితం చేస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ప్రపంచ వ్యాపారంలో ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు బ్యాంకులు లైన్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి ) ద్వారా ఆర్థిక సహాయం అంది స్తాయి. ఈ విధానం వాణిజ్య ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది, ఎందుకంటే ఇది లావాదేవీలను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

లైన్ ఆఫ్ క్రెడిట్ అనేది బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ ఒక ఖాతాదారుకు నిర్దిష్ట రకం రుణాన్ని అందించే విధానం. ఈ రుణం ఖాతాదారు అవసరమైతే ఉపయోగించుకోవచ్చు, మరియు వడ్డీ మాత్రమే చెల్లించవచ్చు. ఎల్ ఓ సి వాణిజ్య లావాదేవీలలో, ముఖ్యంగా అంతర్జాతీయ వ్యాపారంలో, ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉపయోగిస్తారు. ఎగుమతిదారులకు పేమెంట్ గ్యారంటీ,ఫండింగ్ సౌకర్యం,డాక్యుమెంటేషన్ సహాయం ద్వారా బ్యాంకులు సాయం చేస్తాయి. ఎగుమతిదారులు తమ సరుకులను పంపించిన తర్వాత, బ్యాంకులు పేమెంట్ గ్యారంటీని అందిస్తాయి. ఇది ఎగుమతిదారులకు భద్రతను కలిగిస్తుంది. ఎగుమతిదారులు సరుకులను పంపించిన తర్వాత, బ్యాంకులు పేమెంట్ పొందే వరకు ఫండింగ్ సౌకర్యాన్ని అందిస్తాయి. ఎగుమతిదారులు సరుకులను పంపించిన తర్వాత, అవసరమైన డాక్యుమెం ట్లను సరిగా సిద్ధం చేయడానికి బ్యాంకులు సహాయం చేస్తాయి.


ఇక దిగుమతిదారులకు ఫైనాన్స్ ప్రొవైడింగ్,పేమెంట్ గ్యారంటీ,క్రెడిట్ లైన్ ద్వారా సాయం చేస్తాయి. : దిగుమతిదారులు సరుకులను కొనుగోలు చేయడానికి బ్యాంకులు ఫైనాన్స్ అందిస్తాయి.

దిగుమతిదారులు సరుకులను అందుకున్న తర్వాత, బ్యాంకులు సరైన పేమెంట్ చేయడానికి గ్యారంటీని అందిస్తాయి. దిగుమతిదారులు నిర్దిష్ట సమయంలో సరుకులను కొనుగోలు చేయడానికి బ్యాంకులు క్రెడిట్ లైన్ అందిస్తాయి.

కోట్ల వ్యాపారాన్ని ధైర్యంతో వ్యాపారవేత్తలు చేయడానికి ఒక ఆసరా బ్యాంకింగ్ వ్యవస్థ కూడా. ఈ నేపథ్యంలో బ్యాంకులు కూడా ట్రంప్ విధానాల వల్ల వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల వెనక్కి తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ బ్యాంకులు వెనకడుగు వేసినా, ఇంకా కఠిన నియమాలు విధించినా ఇక వ్యాపారవేత్తలు కూడా రిస్క్ తీసుకోకపోవచ్చు. ఈ పరిణామాల వల్ల ప్రపంచ వాణిజ్యమే ఇక శిథిలావస్థలో మగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. ఇది మిగిలిన ప్రపంచాన్నే కాదు,అమెరికాను కూడా నష్టపోయేలా చేస్తుంది.ఈ ప్రమాద సూచికను ట్రంప్ పరిగణనలోకి తీసుకుని వెనక్కి తగ్గితేనే ఈ పరిస్థితిలో మార్పు సాధ్యం!

## జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి న్యాయం

■ గతంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేసిన చంద్రబాబు ప్రభుత్వం ■ వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు వచ్చాయనటం నిస్సందేహం ■ మరోమారు వర్గీకరణ బిల్లు అమలుకు ఎన్ డిఏ సర్కారు నిర్ణయం ■ వర్గీకరణపై చంద్రబాబు చిత్తశుద్ధిని ప్రశంసించిన మందకృష్ణ మాదిగ ■ నాడు వర్గీకరణపై మండిపడ్డ సుప్రీం నేడు మంచుపూలు చల్లింది



గెడ్డం గణేష్
9666506067

"సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఒక నిర్ణయం తీసుకుంది. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఒకరికే కాదు, అందరికీ న్యాయం జరగాలి. అందుకే 1996-97లలో రామచంద్ర రాజు కమిషన్ వేసి ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత ఎస్సిలలో ఏ, బి, సి, డి వర్గీకరణ నేనే తీసుకొచ్చా. తర్వాత అది కోర్టులలో చాలెంజ్ అయ్యింది. ఈరోజు ఏడుగురు సభ్యుల ధర్మాసనం దానిని ఆమోదించారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి న్యాయం చేయడం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం"

"షెడ్యూల్ కులాల వర్గీకరణ అనేది గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమలు చేసింది. ఆనాడు ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ చేసింది చంద్రబాబునాయుడే, ఈరోజు తీర్పు వచ్చే సమయానికి ఆంధ్రప్రదేశ్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడే ఉన్నారు. అప్పుడు ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబునాయుడుకి మేము ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాం. ఆనాడు ఆయన వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు మాకు వచ్చేవి కావు. విద్యావకాశాలు మాకు వచ్చేవి కావు. ఈరోజు న్యాయం బతికింది అంటే ఆ రోజు ఆయన తీసుకొచ్చిన చట్టమే. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు అధికారంలో ఉండడం మా జాతి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. త్వరలో వర్గీకరణ జరుగుతుందనే సంపూర్ణ విశ్వాసం మాకు ఉంది."

-సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాదిగ చంద్రబాబు వ్యాఖ్యలు వర్గీకరణపై ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుంటే, మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలు మాదిగలకు చంద్రబాబు మీద ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ఆ చిత్తశుద్ధి, నమ్మకాలు కార్యరూపం దాల్చాయి. దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరింది. ఎస్సీ వర్గీకరణ పై వేసిన కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదించి, ప్రభుత్వం అసెంబ్లీలో విధాన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇక ఆర్డినెన్స్ లాంఛనమే కావడంతో ఆంధ్రప్రదేశ్ లోని మాదిగల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

**చరిత్రలోకి వెళ్ళితే...** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా దళితులకు వచ్చిన రిజర్వేషన్లలో (ఆంధ్రప్రదేశ్లో 15%) సింహభాగం ఒక్క సామాజివర్గానికే వెళ్తున్నాయని దళితులందరికీ వారి జనాభా దామాషా ప్రకారం పంపిణీ చేపట్టాలని సంకల్పంతో 1994 జులై 7న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా, ఈదుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పిఎస్) ఆవిర్భవించింది. ఉమ్మడి రిజర్వేషన్ విధానం వల్ల నష్టపోతున్న మాదిగలను సమీకరించి, బీసీలలో ఉన్న విధంగానే ఎస్సీలను కూడా ఎ, బి, సి, డి లుగా వర్గీకరించాలని తద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు సాధించుకోవచ్చని ఎమ్మార్పిఎస్ అనేక విధాలుగా పోరాటాలు చేసింది. ఇందులో భాగంగా మందకృష్ణమాదిగ 1997 ఏప్రిల్ 14న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లి గారైన అమ్మన్నమ్మ ఆశీర్వాదం తీసుకుని, వారి స్వగ్రామమైన నారావారి పల్లె నుండి హైదరాబాద్ వరకు 1052 కి.మీ. మాదిగ మహా పాదయాత్ర పేరిట పాదయాత్ర చేసి ఎస్సీ వర్గీకరణకు అన్ని వర్గాల మద్దతు కూడగట్టాడు. కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమంలో నిజాయితీ, వాస్తవాలు గ్రహించిన చంద్రబాబు ఆ ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి దళితుల అసమానతలు తెలుసుకోవడానికి 1996 సెప్టెంబర్ 10న జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ను నియమించాడు. ఆ కమిషన్ ఎస్సీల్లో అసమానతలు నిజమేనని గుర్తించి, 1997 మే 28న ఎస్సీలను ఎ, బీ, సీ, డి లుగా వర్గీకరించాలని, %ూ% గ్రూపులో రెల్లి మరియు ఉప కులాలకు 1%, %దీ% గ్రూపులో మాదిగ మరియు ఉప కులాలకు 7%, %జ% గ్రూపులో మాల మరియ ఉపకులాలకు 6%, %ణ% గ్రూపులో ఆది ఆంధ్ర కులానికి 1% కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దరిమిలా చంద్రబాబు ప్రభుత్వం 1997 జూన్ 6న ఎస్సీలను ఎ, బి, సి, డి లుగా వర్గీకరిస్తూ ఆర్డినెన్స్ ను విడుదల చేసింది. అయితే జాతీయ ఎస్సీ కమిషన్ను సంప్రదించలేదన్న కారణంతో 1997 సెప్టెంబర్ 18న రాష్ట్ర హైకోర్ట్ ఆ ఆర్డినెన్సు కొట్టివేసింది. తర్వాత చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరం మే లో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని చేశాడు.

చట్టం అమలు కాలమైనా 2000-2004 సంవత్సరాల మధ్యకాలంలో మాదిగలు 24 వేల పైచిలుకు ఉద్యోగాలు పొందారని గణాంకాలు చెప్తున్నాయి. అయితే 2004లో చంద్రబాబు నాయుడు అధికారం కోల్పోయిన తర్వాత నవంబర్ 6, 2004 సంవత్సరంలో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని సుప్రీంకోర్టు ఈవి చిన్నయ్య %ం% ఆంధ్రప్రదేశ్ కేసులో చంద్రబాబు చేసిన చట్టాన్ని కొట్టేసింది. 2004 లో చంద్రబాబు అధికారం కోల్పోవడం వల్ల మాదిగ జాతి తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికీ మాదిగలు బలంగా నమ్ముతారు. 2004లో ఏ సుప్రీంకోర్టు అయితే రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం లేదని చెప్పి చంద్రబాబు చేసిన చట్టాన్ని కొట్టేసిందో, 20 ఏళ్ల తర్వాత అదే సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చు అని తెలిపింది. దీని ద్వారా 20 ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన వర్గీకరణ చట్టం న్యాయమని చెప్పకనే చెప్పింది. ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కృషి చేసినంతగా మరే పార్టీ చేయలేదంటే అతిశయోక్తి కాదు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా 2012 అక్టోబర్ 10న వర్గీకరణపై పార్లమెంట్లో బిల్లు పెట్టమని చంద్రబాబు ప్రధానికి లేఖ రాశారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్రలో ఎస్సి వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అనిపించుకుంటానని మాదిగలకు మాట ఇచ్చాడు. 2014- 2019 మధ్య చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళితుల జనాభా నిష్పత్తి ఆధారంగా నిధులు ఖర్చు చేయడానికి జీవో నెంబర్ 25 విడుదల చేసి అమలు చేశాడు. ఆగస్టు 1 2024న సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఆ తీర్పును స్వాగతించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సివర్గీకరణ అమలు కార్యాచరణలో భాగంగా 2024 నవంబర్ 15న విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో వన్ మాన్ కమిషన్ నియమించాడు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ 27 నవంబర్ 2024న బాధ్యతలు స్వీకరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటించి, వారి వద్ద నుండి 3820 వినతులను స్వీకరించి, దళితుల స్థితిగతులను అధ్యయనం చేసి ఎస్సీలను మూడు గ్రూపులుగా చేసి %ూ% గ్రూపులో రెల్లి మరియు ఉపకులలకు 1%, %దీ% గ్రూపులో మాదిగ మరియు వారి ఉపకులాలకు 6.5%, %జ% గ్రూపులో మాల మరియు వారి ఉప కులాలకు 7.5% కేటాయించాలని సిఫారసు చేసి, తన నివేదికను మార్చి 10, 2025న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. మార్చి 17, 2025న రాష్ట్ర మంత్రివర్గం రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫారసులను ఆమోదించి, మార్చి 20, 2025న అసెంబ్లీలో వర్గీకరణపై విధాన నిర్ణయాన్ని ప్రకటించింది.

**నాడు నేడు బాబే:** మాదిగల దశాబ్దాల కలయైనా ఎస్సీ వర్గీకరణను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారి 1997లో చేసింది చంద్రబాబే. 27 ఏళ్ల తర్వాత ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ లో కూడా వర్గీకరణ అమలు చేయనున్న ఘనత ఆయనకే దక్కింది. సామాజిక నిచ్చెనమెట్ల వ్యవస్థలో అణగదొక్కబడిన దళితుల్లో కూడా వైరుధ్యాలు ఉన్నాయని గుర్తించి, అందరికీ సమానత్వం అనే సత్యాన్ని వర్తింప చేయడానికి ఎస్సి వర్గీకరణ చేసిన చంద్రబాబుపై కొన్ని పార్టీలు వర్గీకరణపై అపోహలు రేకెత్తించిన కారణంగా దళితుల్లో ఒక వర్గం ఆ పార్టీకి దూరమవడం బాధాకరం. అయినప్పటికీ మాదిగలకు ఇచ్చిన మాట కోసం, సామాజిక న్యాయం కోసం చంద్రబాబు ఎస్సి వర్గీకరణపై చేసిన కృషికి మాదిగలు జీవితాంతం ఆయనకు ఋణపడి ఉంటారనడంలో సందేహం లేదు. నిజానికి వర్గీకరణ వల్ల ఏ వర్గానికి నష్టం జరగదు. ఆయా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కోటా కేటాయింపులు జరుగుతాయి.

## మితిమిరిన వేగం యువత పాలిట పెనుశాపం

ఈ మధ్య కాలం లో యువత బైక్ లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం.ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్ ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో,ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్రరవాణా శాఖ వారు ఎన్ని పెట్టిన వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగం తో తమ మోటార్ బైక్ లను దౌడు తీయించడమే పనిగా పెట్టుకున్నారు.పైగా యువత ఒకే బైక్ పై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్ లలో కటింగులు కొడుతూ, సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగం తో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డు మీద నడిచే పాదచారులను, వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదం లోకి నెట్టి వేస్తుండటం కడు శోచనీయం. పోలీసు శాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్ పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ



చర్యలు ఎన్ని తీసుకుంటున్న పరిస్థితిలో పెద్దగా మార్పు కాన రావడం లేదు. అదేవిధంగా యువత తల్లిదండ్రులు సైతం తమ వంతుగా బైక్ లపై వేగంగా వెళ్లడం వల్ల ఎన్నో అనర్థాలు వున్నాయి అని పదే పదే హెచ్చరిస్తున్నప్పటికి అవి చెవిటోడి ముందు శంఖం ఉదినట్లు ఇలాంటి మాటలను సైతం భేఖాతార్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరి తో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను,ఎనలేని గర్భ శోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.

ఏదిఏమైనా ఈ మితిమీరిన వేగం అనే విషనాగుకు,అత్యంత ఆనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమే గాక,వేగంగా వెళ్లడం అనేది ఒక వెలంవెర్రిగా భావిస్తున్న యువత కోరి కోరి పులి బోనులో అడుగుపెట్టినట్లుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు.ఏమైన ప్రతి ఏడాది దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక సందర్భం లో వేలాది మంది యువత ఈ అదుపు తప్పిన వేగం కారణంగా తమ విలువైన ప్రాణాలను మృత్యుకూపం లోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనా యువత తాము అంతకు తాముగా వివేకం తో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని ' నిదానమే ప్రదానం ' ( '%స్త్రశీ ంశ్రీశీషశ్రీఎ తీఋఘష్ట ఝటవశ్రీఎ% ' ) అనే పెద్దల నానుడికి కట్టుబడి యువత వ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం.కాబట్టి ' నేటి యువత రేపటి మన దేశ బంగారు భవిష్యత్ కు ఆశాకిరణాలు ' అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటి యువత ఎల్లవేళలా గుర్తు పెట్టుకొని మసలుకుంటూ మితిమీరిన వేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు.అలా చేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు,ఇటు ఈ దేశానికి ఎంతో మేలుచేసిన వారవుతారు.జయ జయహో భారతదేశ యువత!

– బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660),

# అటవీ ప్రాంతానికీ విస్తరించిన స్టెర్లింగ్

హైదరాబాద్ : మహారాష్ట్రలోని టిపేశ్వర్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ అత్యాధునిక లగ్జరీ వైల్డ్ లైఫ్ రిసార్ట్ ను ఘనంగా ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ప్రాముఖ్యమైన అటవీ ప్రాంతాల్లో 14 రిసార్టులను స్థాపించి, స్టెర్లింగ్ ఇప్పుడు భారతదేశంలోని ప్రముఖ వైల్డ్‌లైఫ్ హాస్పిటాలిటీ బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది.
ఎన్‌హెచ్ 44 హైవేపై ఉన్న స్టెర్లింగ్ టిపేశ్వర్‌కు నాగ్పూర్ (3.5 గంటలు), హైదరాబాద్ (5 గంటలు) నుంచి సులభంగా చేరుకోవచ్చు. పెద్ద అభయారణ్యాల్లా కాకుండా, టిపేశ్వర్ లో సందడి తక్కువగా ఉండి, పులుల ప్రత్యేక దృశ్యాలను చూసే అవకాశాన్ని ఇస్తుంది. ఇది భారతదేశంలోని అత్యంత భద్రంగా ఉండే వన్యప్రాణి గమ్యస్థానాలలో ఒకటి. ఏడెకరాల్లో విస్తరించి ఉన్న స్టెర్లింగ్ టిపేశ్వర్, సుస్థిరతతో కూడిన సొగసును అందిస్తుంది. అతిథులు కళాత్మకంగా రూపొందించిన సఫారీ గుడారాలు, విల్లాల మధ్య ఎంపిక చేసుకోవచ్చు. ఇవన్నీ స్థానిక వన్యప్రాణుల స్ఫూర్తితో రూపొందించబడి, అడవుల్లో విహరించేందుకు ప్రైవేట్ సిట్ అవుట్లను కలిగి ఉంటాయి. నక్షత్రాల కింద ఏర్పాటు చేసే వ్యక్తిగత బార్బెక్యూలు ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి. రిసార్ట్‌లోని



ప్రధాన ప్రాంతమైన "అడవి"లో 50కి పైగా పళ్ల చెట్లు, ఆకర్షణీయ పక్షులు, ఈ ప్రాంత పర్యావరణ వ్యవస్థను మనకు దగ్గర చేస్తాయి. గైడెడ్ సఫారీలు, ప్రకృతి నడకలు, టిపేశ్వర్ ప్రఖ్యాత గోల్డెన్ టైగర్ 'ఫాంటమ్ పాస్' కథలతో నేచురలిస్టులు వినూత్న కార్యక్రమాలు అందిస్తారు.

## ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే బాదం



ఇండియన్ డైటెటిక్ అసోసియేషన్ యొక్క తెలంగాణ చాప్టర్, ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియాతో కలిసి, తెలంగాణ హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో డైటెటిక్స్ మరియు న్యూట్రిషన్ నిపుణుల కోసం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. బాదం యొక్క గొప్ప పోషక గుణాలు మరియు ఈ సహజ, పోషకమైన గింజలు రోజువారీ ఆహారంలో చేర్చినప్పుడు కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ఈ సదస్సు లక్ష్యం. న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి ఈ చర్చకు నేతృత్వం వహించారు, బాదం యొక్క ఆరోగ్య ప్రయోజనాలపై ఆమె అనేక అంశాలను పంచుకున్నారు.
ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చగా, డాక్టర్ మార్క్ కెర్న్, డాక్టర్ అలిసన్ కోట్స్ మరియు డాక్టర్ అనూప్ మిశ్రా నిర్వహించిన మూడు పరిశోధన అధ్యయనాలను ఆమె హైలైట్ చేశారు. రోజువారీ ఆహారంలో బాదంను చేర్చడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను, ముఖ్యంగా కండరాల పునరుద్ధరణను నిర్వహించడంలో ఈ గింజలు పోషించే ముఖ్యమైన పాత్ర, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాదం ఎలా సహాయపడుతుందో తెలుపుతూనే, ప్రీడయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటాయని అధ్యయనాలు వెల్లడించాయి.
ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా చర్చా కార్యక్రమం జరిగింది, న్యూట్రిషనిస్ట్ మరియు వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చకు అపోలో హాస్పిటల్స్ చీఫ్ డైటీషియన్ శ్రీమతి హరితా శ్యామ్ బి సంధానకర్తగా వ్యవహరించారు. యశోద హాస్పిటల్స్ చీఫ్ డైటీషియన్ సునీతా ఫిలిప్ మరియు స్టార్ హాస్పిటల్ నానక్ రామ్గూడ చీఫ్ డైటీషియన్ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పారగాన్ కొత్త టీవీసీ పాదరక్షలు




హైదరాబాద్ : దేశపు అత్యంత విశ్వసనీయ పాదరక్షల బ్రాండ్‌గా పారగాన్ తమ 50వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, బ్రాండ్ యొక్క ప్రధాన నమ్మకం : "పట్టుదల, ముందుకు సాగాలనే దానికి" ని ఒడిసిపడుతూ తమ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించింది. తమ కుటుంబానికి మెరుగైన రేపటి పట్ల ఆశతో, ప్రశాంతమైన సంకల్పంతో జీవితంలో ముందుకు సాగే రోజు వారీ భారతీయుడి శాశ్వత స్ఫూర్తికి నివాళి ఈ చిత్రం.
తరచుగా తమ ఉత్పత్తులలో విభిన్నమైన అంశాలు,ధరల ద్వారా బ్రాండ్‌లను నిర్వహించే సమయంలో, పారగాన్ మరింత ప్రాథమికమైనది : ప్రతి అడుగు వెనుక ఉన్న మానవ కలలను హైలైట్ చేయడానికి ఉద్దేశపూర్వకమైనదిగా ఉంటుంది.
"ఈ ప్రచారం పారగాన్‌ను దానిలాగా మార్చిన వ్యక్తుల జీవితాల్లో పాతుకుపోయింది" అని పారగాన్ ఫుట్‌వేర్ మార్కెటింగ్ & ఐటీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సచిన్ జోసెఫ్ అన్నారు. ఆయనే మాట్లాడుతూ "మేము 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, నిశ్శబ్ద హీరోలు – ఒక మహోన్నత కారణం మరియు దృఢత్వంతో ప్రతి రోజూ నడుస్తున్న వ్యక్తులను గౌరవించాలనుకుంటున్నాము. ఈ చిత్రం వారి ప్రయాణానికి ప్రతిబింబం మరియు వారితో పాటు నడవడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది " అని అన్నారు.
"మేము పరధ్యానాలను తొలగించి, ఆశావాదంతో ముందుకు సాగే బ్రాండ్ యొక్క దృఢ సంకల్పంతో కూడిన నమ్మకంలో పాతుకుపోయిన దానిపై దృష్టి పెట్టాలనుకున్నాము. ఈ కథ, తన కోసం కాదు, తన ప్రియమైనవారి కోసం ప్రతిరోజూ చిరునవ్వుతో ముందుకు సాగుతుండే సామాన్యుడి అచంచలమైన స్ఫూర్తికి ప్రాతినిధ్యం వహిస్తుంది" అని తుర్మెరిక్ సీఈఓ రాహుల్ గుహా అన్నారు.

## 7500 కోట్లు సేకరణకు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బోర్డు ఓకే

IDFC FIRST Bank

ముంబై : ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు ఈరోజు జరిగిన సమావేశంలో, గ్లోబల్ గ్రోత్ ఇన్వెస్టర్ వార్ బర్గ్ పింకస్ ఎల్ఎల్‌సి అనుబంధ సంస్థ అయిన కరెంట్ సీ ఇన్వెస్ట్‌మెంట్స్ బి .వి .కి సుమారు రూ. 4,876 కోట్ల విలువైన ఈక్విటీ క్యాపిటల్ (సిసిపిఎస్) ప్రిఫరెన్షియల్ ఇష్యూను మరియు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడిఐఏ) యొక్క పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ప్లాటినం ఇన్విక్టస్ బి 2025 ఆర్ఎస్‌సి లిమిటెడ్కు సుమారు రూ. 2,624 కోట్లు విలువైన ఈక్విటీ క్యాపిటల్ (సిసిపిఎస్) ప్రిఫరెన్షియల్ ఇష్యూను జారీ చేయడానికి ఆమోదించింది. ప్రతిపాదిత ఇష్యూలు వాటాదారులు మరియు నియంత్రణ ఆమోదాలకు లోబడి ఉంటాయి.
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ వి వైద్యనాథన్ మాట్లాడుతూ: "మొదటి రోజు నుండి, భారతదేశంలో ప్రపంచ స్థాయి బ్యాంకును నిర్మించాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో మేము ఎల్లప్పుడూ బ్యాంకు యొక్క పునాదిని నిర్మించాము.
మేము కస్టమర్ల పట్ల సానుభూతి సంస్కృతిని నిర్మిస్తున్నాము. అత్యున్నత స్థాయి కస్టమర్ సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము సాంకేతికంగా అభివృద్ధి చెందాము మరియు అత్యాధునిక స్థాయిలో కొనసాగుతున్నాము. అన్నారు.

### కంపెనీ నిధులతో విలాసాలు.. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి జెన్సోల్ స్టాక్ 90% పతనం

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 1500 పాయింట్లు, నిఫ్టీ 414 పాయింట్లు లాభం




ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దేశీయంగా కనిష్ఠ స్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణ చేరడం, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు కూడా పాజిటివ్ సెంటిమెంట్ కు తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ 1500పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా.. నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా వ్యవహరించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది.
బీఎస్ ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,044.29) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిర పడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్టెల్, బజాజ్ ఫిన్ సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66డాలర్ల వద్దకొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.
**కారణాలు ఇవీ.. :** బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600పాయింట్లు పెరగడంలో దోహద పడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. రెండు సెషన్లలో ఈ మొత్తం దాదాపు రూ.10 వేల కోట్లుగా ఉంది. ఇది మన దేశీ ఈక్విటీ మార్కెట్లపై నమ్మకాన్ని పెంచింది.
అమెరికా కరెన్సీ అయిన డాలరు విలువ బలహీన పడడం మన మార్కెట్లకు సానుకూల పరిణామం అని అనలిస్టులు చెబుతున్నారు.
టారిఫ్‌ల విషయంలో అమెరికా, జపాన్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది సెంటిమెంట్ను బలపరిచింది. ఇదే తరహాలో భారత్‌తో కూడా సానుకూల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందన్న అంచనాలు దీనికి తోడయ్యాయి. దీంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే భారత్‌కు ఎంతకాలం తక్కువ ధరల వద్ద క్రూడ్ లభిస్తే ఆ మేర ద్రవ్యలోటు తగ్గుతుంది.

# 100 సంవత్సరాల క్యాట్‌పిల్లర్




ప్రపంచంలోని ప్రముఖ నిర్మాణ మరియు మైనింగ్ పరికరాలు, ఆఫ్-హైవే డీజిల్ మరియు సహజ వాయువు ఇంజిన్లు, పారిశ్రామిక గ్యాస్ టర్బైన్లు మరియు డీజిల్-ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ల తయారీదారు అయిన క్యాట్‌పిల్లర్ ఇంక్., దాని స్మారక 100వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందున, భారతదేశంలోని గొంగళి పురుగు బృందం ఈ వారసత్వంలో తన పాత్ర పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేస్తుంది. భారతదేశంలో 50 సంవత్సరాలకుపైగా కార్యకలాపాలతో, క్యాట్‌పిల్లర్ దేశంలో మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మరియు పారిశ్రామిక పురోగతిని నడిపించడంలో గణనీయంగా దోహదపడింది.
ఒక శతాబ్దం పాటు, క్యాట్‌పిల్లర్ కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణ మరియు పరిశ్రమ-ప్రముఖ పరివర్తన భారతదేశంతో సహా ఆధునిక ప్రపంచాన్ని రూపొందించడంలో సహాయపడింది. భాక్రా నంగల్ ఆనకట్ట నుండి అటల్ టన్నెల్ మరియు పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వే వరకు, క్యాట్పిల్లర్యొక్క పరికరాలు 1930ల నుండి దేశ మౌలిక సదుపాయాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించాయి. "క్యాటర్‌పిల్లర్‌లో, ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృతత ఎల్లప్పుడూ మా విజయానికి మూల స్తంభాలుగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100 సంవత్సరాలు మరియు భారతదేశంలో 50 సంవత్సరాలకు పైగా మేము జరుపుకుంటున్న సందర్భంగా, మా విజయాల వెనుక మా ప్రజలే చోదక శక్తి అని మేము గుర్తించాము"అని క్యాటర్పిల్లర్ ఇండియా కంట్రీ మేనేజర్ మరియు వైస్ ప్రెసిడెంట్, ఇంటిగ్రేటెడ్ కాంపోనెంట్ సొల్యూషన్స్ ఇంజనీరింగ్ విభాగం, భువన్ ఆనందకృష్ణన్ అన్నారు. "వారి అంకితభావం భారతదేశ అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడమే కాకుండా ప్రపంచ స్థాయిలో కొత్త ప్రమాణాలను కూడా నిర్దేశించింది. మరింత స్థిరమైన, సమర్థవంతమైన మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తును నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము-కలిసి, మేము తదుపరి శతాబ్దపు పురోగతిని రూపొందిస్తున్నాము." అన్నారు.
భారతదేశం కీలకమైన ప్రపంచ తయారీదారుగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటున్నందున, క్యాటర్ పిల్లర్ దేశం యొక్క పారిశ్రామిక మరియు మౌలిక సదుపాయాల ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి లోతుగా కట్టుబడి ఉంది. అత్యాధునిక సాంకేతికత మరియు అత్యంత నైపుణ్యం కలిగిన ప్రతిభతో, క్యాటర్‌పిల్లర్ భారతదేశ వృద్ధి కథలో అంతర్భాగంగా కొనసాగుతోంది.
ఈ వేడుకలో భాగంగా, ప్రపంచం వేగవంతమైన డిజిటల్ పరివర్తనకు లోనవుతున్నందున, ప్రపంచ మార్కెట్ డిమాండ్‌లను తీర్చడానికి సాంకేతికతను ఉపయోగించుకుని, భవిష్యత్ శ్రామిక శక్తిని అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో సహాయపడటానికి క్యాటర్ పిల్లర్ ఇంక్ రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా $100 మిలియన్లను ప్రతిజ్ఞ చేసింది.


# ఎస్‌బిఐ కార్డ్ మరియు టాటా డిజిటల్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు అయిన ఎస్‌బిఐ కార్డ్, టాటా డిజిటల్‌తో భాగస్వామ్యంతో ఈరోజు టాటా న్యూ ఎస్‌బిఐ కార్డ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన జీవనశైలి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ అన్ని విభాగాలలోని వివేకవంతమైన కస్టమర్లకు ప్రీమియం మరియు అత్యంత ప్రతిఫలదాయకమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ఈ కో-బ్రాండెడ్ కార్డ్ టాటా న్యూ ఇన్ఫినిటీ ఎస్‌బిఐ కార్డ్ మరియు టాటా న్యూ ప్లస్ ఎస్‌బిఐ కార్డ్ అనే రెండు వేరియంట్లలో ప్రారంభించబడింది. కస్టమర్లు ఆన్‌లైన్ లేదా స్టోర్‌లో మరియు దేశీయ మరియు అంతర్జాతీయ వ్యాపారి అవుట్ లెట్‌లలో న్యూ కాయిన్‌ల రూపంలో అన్ని ఖర్చులపై రివార్డులను పొందుతారు, వీటిని టాటా న్యూ యాప్ లో రీడీమ్ చేసుకోవచ్చు. .
కో-బ్రాండెడ్ కార్డ్ రోజువారీ చెల్లింపులపై రివార్డులను కూడా అందిస్తుంది, యుపిఐ లావాదేవీలపై న్యూకాయిన్స్లో (రుపే వేరియంట్‌తో) 1.5% వరకు తిరిగి మరియు టాటా న్యూ ద్వారా చేసే బిల్లు చెల్లింపులపై 5% వరకు తిరిగి అందిస్తుంది. కస్టమర్‌లు ఎస్‌బిఐ కార్డ్‌వెబ్ సైట్ ఎస్‌బిఐ కార్డ్.కామ్‌ను సందర్శించడం ద్వారా ఎస్‌బిఐ కార్డ్ స్ప్రింట్ ద్వారా డిజిటల్‌గా కార్డు కోసం నమోదు చేసుకోవచ్చు మరియు ఎంపిక చేసిన క్రోమా స్టోర్‌లలో ఎస్‌బిఐ కార్డ్ రిటైల్ కియోస్క్‌లను సందర్శించడం ద్వారా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.
ఈ ఆవిష్కరణ సందర్భంగా ఎస్‌బొఐ కార్డ్ ఎండి సిఈఓ శ్రీమతి సలీలా పాండే మాట్లాడుతూ, "నేటి యుగంలో, మారుతున్న ప్రాధాన్యతలతో, కస్టమర్ల జీవనశైలి అవసరాలు మరింత వైవిధ్యంగా మారాయి. మా కస్టమర్ల జీవనశైలి అనుభవాలను మెరుగుపరచడానికి టాటా డిజిటల్‌తో భాగస్వామ్యం చేసుకోవడం మాకు సంతోషంగా ఉంది. అత్యుత్తమ విలువను అందించే కస్టమర్ కేంద్రీకృత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధతకు మా




భాగస్వామ్యం నిదర్శనం.
ప్రతి లావాదేవీలో విలువను జోడించే సమగ్ర అనుభవాన్ని అందించడానికి, అసమానమైన ప్రయోజనాలు మరియు సజావుగా ఉండే సౌలభ్యంతో షాపింగ్ అనుభవాన్ని పెంచడానికి టాటా న్యూ ఎస్‌బిఐ కార్డ్ రూపొందించబడింది. ఈ కార్డ్ మా బలమైన కో-బ్రాండ్ కార్డ్ పోర్ట్‌ఫోలియోకు ఒక ముఖ్యమైన అదనంగా ఉంది. అన్నారు.

# నియర్ జీరో కాస్ట్ మైగ్రేషన్ ప్రోగ్రామ్ ప్రకటించిన డిలాయిట్




డిలాయిట్ ఎస్ఏపితో ఉన్న సంబంధం వల్ల మరియు యమజాన్ వెబ్‌సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్) సుమారు జీరో కాస్ట్ మైగ్రేషన్ ప్రోగ్రామ్ కలిసి చేసే జాయింట్ చొరవ మరియు అది ఎస్ఏపి యొక్క ప్రస్తుత ఈఆర్‌పి వినియోగదారులకు చొరవని అందించింది ఏఐ పవర్ చేసిన ఆర్ఐ ఎస్ఈతో ఎస్ఏపిఎస్/ 4 హెచ్ఏఎన్ఏ క్లౌడ్ బదిలీని వినియోగదారుల ద్వారా మెరుగుపరిచింది. ఈ కార్యక్రమం వేగవంతం చేస్తుంది, బదిలీ పద్ధతిని సులభం చేసింది, మెరుగైన సమర్థ్యాలతో ఎస్ఏపి క్లౌడ్ ఈఆర్‌పి లాభాలతోవ్యాపారాలను అందించింది మరియు అది మెరుగైన పనితీరు కలిగిన సదుపాయాలను మరియు నిబద్దతలను అందించింది. ప్రోగ్రామ్మందస్తు ఖర్చులను తగ్గించేటప్పుడు వారి ఈఆర్‌పి నిమార్చడానికి సంస్థలను అనుమతిస్తుంది. ఇదిడెలాయిట్, ఎస్ఏపి మరియు ఏడబ్ల్యూ ఎస్నుండి ఖర్చు- సమర్థవంతమైన మరియు మిశ్రమ వనరులను ఉపయోగించుకునేటప్పుడు వ్యాపారాలు తక్కువ సమయాన్ని విలువైనదిగా మరియు సున్నితంగా పరివర్తనను అందించడంలో సహాయపడే ఏకైక అవకాశం. నియర్జీరోకాస్ట్ప్రోగ్రామ్డెలాయిట్యొక్క విస్తృతమైన పరిశ్రమ నైపుణ్యం మరియు ఫ్రేమ్ వర్కు ఉపయోగించడం ద్వారా వలసలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నిస్తుంది. ఇది మైగ్రేట్ ఎక్స్పంటి ఏఐ-ఆధారిత సాధనాలు మరియు యాక్సిల రేటర్‌ల సూట్‌ను కలిగి ఉంటుంది, ఇది అసెస్‌మెంట్, ఎస్ఏపినోట్ అనాలిసిస్, సివి ఐడిడ్యూప్లికేష న్మరియు టెస్టింగ్‌తో సహా మైగ్రేషన్ప్ర క్రియ యొక్క ముఖ్య అంశాలను ఆటోమేట్చే స్తుంది. ఏ డబ్ల్యూ ఎస్ యొక్క ఎస్ఏపి క్లౌడ్ అనుభవం మరియు అధికలభ్యతను అందించే మరియు జీరోడేటాలాస్ ఆప్షన్‌తో డిజాస్టర్రిక వరీని అందించే ఎండ్-టు-ఎండ్సెక్యూరిటీతో కలిసి, కస్టమర్లు ఏకీకృత మైగ్రేషన్మద్దతును పొందగలుగుతారు, అది స్థితి స్థాపకంగా మరియు సమర్థవంతంగా ఉంటుంది.

# స్మార్ట్ ట్రేడర్స్ ప్లాన్‌ను ప్రారంభించిన స్టాక్స్ కార్ట్

న్యూఢిల్లీ: భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న డిస్కౌంట్ బ్రోకరేజ్ ప్లాట్ ఫారమ్ అయిన స్టాక్స్ కార్ట్ దాని స్మార్ట్ ట్రేడర్ ప్లాన్‌ను అధికారికంగా ప్రకటించింది, ఇది తెలివిగా మరియు మరింత సరసమైన వ్యాపారం చేయాలనుకునే క్రియాశీల వ్యాపారుల కోసం రూపొందించబడిన ఒక సంచలనాత్మక జీరో-బ్రోకరేజ్ సబ్స్క్రిప్షన్-ఆధారిత ఆఫర్. SMC గ్లోబల్ సెక్యూరిటీస్ యొక్క ఆర్థిక నైపుణ్యం ఆధారంగా నిర్మించబడింది, మూడు దశాబ్దాలుగా భారతీయ స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో విశ్వసనీయ పేరు. స్టాక్స్ కార్ట్ నేటి డైనమిక్ మార్కెట్లలో వ్యాపారులకు ఖర్చు సామర్థ్యం అంటే ఏమిటో పునర్నిర్వచించబడింది. ప్లాట్‌ఫారమ్ అత్యాధునిక సాంకేతికత, సహజమైన సాధనాలు మరియు ఇప్పుడు పారదర్శకమైన, ఫ్లాట్-ఫ్రీ ధరల ద్వారా వ్యాపారాన్ని సులభతరం చేయడంపై స్థిరంగా దృష్టి సారించింది. Sస్మార్ట్ ట్రేడర్స్ ప్లాన్‌తో, స్టాక్స్ కార్ట్ జీరో-బ్రోకరేజీ విప్లవాన్ని ముందుకు తీసుకువెళుతోంది, ప్రతి-వాణిజ్య రుసుము భారాన్ని తొలగిస్తుంది మరియు ఖర్చులపై కాకుండా వ్యూహంపై దృష్టి పెట్టడానికి వ్యాపారులకు అధికారం కల్పిస్తోంది. "ఈరోజు స్టాక్స్ కార్ట్ ఈ ప్లాన్‌ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ప్లాన్‌తో, మేము ఆకాశాన్ని అంటుకునే బ్రోకరేజ్ ఛార్జీలకు బై చెబుతున్నాము. ఇది వ్యాపారాన్ని అర్థం చేసుకునే వ్యాపారుల కోసం రూపొందించబడిన జీరో బ్రోకరేజ్ విప్లవం. ఇది మొదటిసారి పెట్టుబడిదారు లేదా సీజన్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ట్రేడింగ్‌ను



సాఫీగా, పారదర్శకంగా మరియు ఖర్చుతో కూడుకున్నదిగా చేయడమే మా లక్ష్యం." అని స్టాక్ కార్ట్ డైరెక్టర్ మరియు ఇఈఓ ప్రణయ్ అగర్వాల్ తెలిపారు. "

## ఏపీ పోలీసులలో ఎస్టీ కోటాకు ప్రోత్సాహం




హైదరాబాద్ : దేశంలో న్యాయం అందించడానికి సంబంధించి భారతదేశంలో రాష్ట్రాలకు ర్యాంకింగ్ అందించే ఏకైక నివేదిక అయిన 2025 ఇండియా జస్టిస్ రిపోర్ట్ విడుదలైంది, తెలంగాణ పోలీసు రంగంలో 1వ స్థానంలో, న్యాయవ్యవస్థలో 2వ స్థానంలో ఉంది, మొత్తం మీద 18 పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో (ఒక్కొక్కటి కోటి కంటే ఎక్కువ జనాభాతో) 3వ స్థానంలో (2022: 3వ స్థానంలో) ఉంది. జైళ్లలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో, చట్టపరమైన సహాయంలో 5వ స్థానంలో ఉండగా, మొత్తం మీద 18 పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో 2వ స్థానంలో (2022: 5వ స్థానంలో) నిలిచింది.
కర్ణాటక అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ 2022లో ఐదవ స్థానం నుండి రెండో స్థానానికి చేరుకుంది, తెలంగాణ (2022 ర్యాంకింగ్: 3వ స్థానం), కేరళ (2022 ర్యాంకింగ్: 6వ స్థానం) ఉన్నాయి. ఏడు చిన్న రాష్ట్రాలలో (ఒక్కొక్కటి కోటి కంటే తక్కువ జనాభా ఉన్నవి), సిక్కిం (2022: 1వ) మొదటి స్థానంలో, హిమాచల్ ప్రదేశ్ (2022: 6వ), అరుణాచల్ ప్రదేశ్ (2022: 2వ) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.
ఇండియా జస్టిస్ రిపోర్ట్ గురించి జస్టిస్ (రిటైర్డ్) మదన్ బి. లోకూర్ మాట్లాడుతూ, "ఒక వ్యక్తి వ్యవస్థతో ఎదుర్కొనే మొదటి ఎన్ కౌంటర్ తోనే న్యాయం పొందడంలో శిక్షా ప్రక్రియ ప్రారంభమవుతుంది. న్యాయం అందించడంలో ముందు వరుసలో ఉండే ఫ్రంట్ లైన్ జస్టిస్ ప్రొవైడర్లు – పోలీస్ స్టేషన్లు, పారాలీగల్ వాలంటీర్లు, జిల్లా కోర్టులు – వంటి వారిని సరిగ్గా సమకూర్చడంలో, శిక్షణ ఇవ్వడంలో మనం విఫలమవడంతో, మనం ప్రజల నమ్మకాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాం. సమాన న్యాయం పట్ల మన నిబద్ధతను రూపొందించడానికి ఈ సంస్థలు ఉద్దేశించబడ్డాయి. మన మొత్తం న్యాయ చట్రం యొక్క బలం ఈ కీలకమైన మొదటి సంప్రదింపు అంశాలపై ఆధారపడి ఉంటుంది. వనరులపై తగినంత శ్రద్ధ పెట్టనందున మెరుగుదలలు చాలా తక్కువగా ఉన్నాయని ఇండియా జస్టిస్ రిపోర్ట్ నాల్గవ ఎడిషన్ ఎత్తి చూపింది. న్యాయం కోరుకునే వ్యక్తిపైనే భారం కొనసాగుతోంది, దానిని అందించడం రాజ్యం బాధ్యత కాదా" అని ప్రశ్నించారు.
"భారతదేశం వందేళ్లుగా ప్రజాస్వామ్య, చట్టబద్ధమైన దేశంగా ముందుకు సాగుతున్నందున, సంస్కరించ బడిన న్యాయ వ్యవస్థ ద్వారా హామీ ఇవ్వబడకపోతే చట్టబద్ధమైన పాలన, సమాన హక్కుల వాగ్దానం శూ న్యంగా ఉంటుంది" అని ఇండియా జస్టిస్ రిపోర్ట్ చీఫ్ ఎడిటర్ శ్రీమతి మాజా దారువాలా అన్నారు. "సంస్కరణ ఐచ్ఛికం కాదు. ఇది అత్యవసరం. బాగా వనరులు కలిగి స్పందించే న్యాయ వ్యవస్థ అనేది రాజ్యాంగబద్ధమైన ఆవశ్యకత. దీనిని ప్రతి పౌరుడికి అందుబాటులో ఉన్న రోజువారీ వాస్తవికతగా చేయాలి" అని అన్నారు


### రిధీరా గ్రూప్ సేల్స్ & మార్కెటింగ్

## సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా వివేక్ చతుర్వేది



హైదరాబాద్ : వెల్ నెస్-ఫోకస్డ్ రియల్ ఎస్టేట్‌లో అగ్రగామిగా ఉన్న రిధీరా గ్రూప్, సేల్స్ & మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా మిస్టర్ వివేక్ చతుర్వేది నియామకాన్ని ప్రకటించినందుకు సంతోషంగా ఉంది. తన కొత్త పాత్రలో, వివేక్ కంపెనీ వృద్ధిని నడిపించడం, వ్యూహాత్మక మార్కెటింగ్ కార్యక్రమా లను రూపొందించడం, కీలకమైన వాటాదారులతో బలమైన సంబంధాలను పెంపొందించడం మరియు రిధీరా మార్కెట్ ఉనికిని మరింత మెరుగుపరచడానికి విక్రయ ప్రయత్నాలకు నాయకత్వం వహించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటాడు.వెల్నెస్-ఓరియెంటెడ్ మరియు స్థిరమైన రియల్ ఎస్టేట్‌లో నాయకుడిగా రిధీరా కొనసాగుతున్న పరిణామంలో అతని నియామకం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రిధీరా గ్రూప్ వ్యవస్థాపకుడు & మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ రితేష్ మస్తీపురం మాట్లాడుతూ: "రిధీరాలో, మేము రియల్ ఎస్టేట్‌ను సమాజ పరివర్తనకు శక్తివంతమైన ఉత్ప్రేరకంగా చూస్తాము. ఇది భవనాలకు మించిన ప్రదేశాలను రూపొందించడం-ప్రజలు నివసించే, అభివృద్ధిచెందే మరియు వారి ఆకాంక్షలను గ్రహించే వాతావరణాలను సృష్టించడం. వివేక్ నాయకత్వం ఈ వ్యాపారాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యాపారాన్ని అతుకులతో సమలేఖనం చేస్తుంది. మేము మా మార్కెట్ స్థితిని బలోపేతం చేయడం మరియు అర్థవంతమైన వృద్ధిని సాధించడం వలన కస్టమర్ యొక్క పల్స్ కీలకం అవుతుంది, మేము రియల్ ఎస్టేట్ యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించ డాన్ని కొనసాగిస్తూ రిధీరాను కొత్త శిఖరాలకు ఎదగడానికి అతని నాయకత్వం సహాయ పడుతుందని మేము విశ్వసిస్తున్నామన్నారు. తన నియామకం గురించి మాట్లాడుతూ, వివేక్ చతుర్వేది తన ఆలోచనలను ఇలా పంచుకున్నారు, "ఇన్నోవేషన్ మరియు ఇంపాక్ట్‌ల కూడలిలో ఉన్న రిధీరా అనే కంపెనీలో చేరడం నాకు గౌరవంగా ఉంది. ఆస్తులను నిర్మించడమే కాకుండా, రాబోయే తరాలకు ఉపయోగపడే శాశ్వత వారసత్వాన్ని సృష్టించడానికి గాఢంగా కట్టుబడి ఉన్న బృందంతో కలిసి పనిచేసే అవకాశం నాకు చాలా ఉత్తేజాన్నిస్తుంది. మా విలువల ప్రతిబింబం-ఆరోగ్యం, సుస్థిరత మరియు సమాజంముందున్న ప్రయాణం సంభావ్యతతో నిండి ఉంది మరియు రిధీరా యొక్క ఈ తదుపరి దశలో భాగం కావడానికి నేను సంతోషిస్తున్నానన్నారు.

### జియో నెట్‌వర్క్ కనెక్టివిటీలో ఒప్పో ఎఫ్ 29 సిరీస్ కొత్త బెంచ్‌మార్క్




ఒప్పో ఎఫ్ 29 సిరీస్ – 'డ్యూరబుల్ ఛాంపియన్' – ఉత్తమ 5జి ప్రదర్శనలలో ఒకదాన్ని ప్రదర్శించడానికి, జియోతో భాగస్వామ్యంతో నెట్‌వర్క్ కనెక్టివిటీలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. ఊక్లా విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, జియో భారతదేశంలో 5Gతో అత్యంత వేగవంతమైన మొబైల్ నెట్‌వర్క్ బిరుదును సంపాదించింది, మొబైల్ వేగంలో అగ్ర ఆపరేటర్‌గా అవతరించింది. భారతదేశం కోసం నిర్మించబడి భారతదేశంలో పరీక్షించబడిన ఒప్పో ఎఫ్ 29 సిరీస్ అత్యుత్తమ కనెక్టివిటీ, ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, మిలిటరీ-గ్రేడ్ దృఢత్వం మరియు శక్తివంతమైన బ్యాటరీ పనితీరును మిళితం చేస్తుంది, ఇవన్నీ సందడిగా ఉండే నగర వీధుల నుండి కఠినమైన భూభాగాల వరకు ప్రతి సవాలుకు సిద్ధంగా ఉండే సన్నని మరియు సొగసైన డిజైన్‌లో ప్యాక్ చేయబడ్డాయి. అప్‌లోడ్ మరియు డౌన్‌లోడ్ వేగంపై దృష్టి సారించిన కఠినమైన పరీక్షా ప్రక్రియ ద్వారా, F29 సిరీస్ దాని ధర విభాగంలోని పరికరాలతో పోల్చినప్పుడు గణనీయంగా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. దాని అసాధారణమైన 5G పనితీరు మరియు కస్టమర్ అనుభవాన్ని ధృవీకరించడానికి బెంగళూరు మరియు ముంబై వంటి నగరాల్లో ఒప్పో ఎఫ్ 29 సిరీస్ సిరీస్ను ఉపయోగించి ఈ పరీక్షలు నిర్వహించబడ్డాయి.

# వచ్చే ఏడాది మార్చి 31 నాటికి అంతం

- నక్సల్ ఏరివేత మిషన్‌కు C సీఆర్‌పీఎఫ్ వెన్నెముక
- సీఆర్‌పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవంలో అమిత్ షా

న్యూఢిల్లీ : దేశంలో నాలుగు జిల్లాలకే పరిమితమైన నక్సలిజం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి అంతమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నక్సలైట్ల ఏరివేత మిషన్కు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) వెన్నెముక లాంటిదని అభివర్ణించారు. గురువారం మధ్యప్రదేశ్ లోని నీముచ్ జిల్లాలో జరిగిన సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు. కార్యక్రమానికి రాగానే ముందుగా దేశం కోసం త్యాగం చేసిన సైనికులకు ఆయన నివాళులు అర్పించారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఏపీఎఫ్, సీఆర్పీఎఫ్, ముఖ్యంగా దాని కోబ్రా బెటాలియన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అమిత్ షా చెప్పారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ 400కి పైగా ఫార్వర్డ్ ఆపరేటింగ్ స్థావరాలను ఏర్పాటు చేసిందని, ఈ కారణంగా ఆ ప్రాంతాలలో హింస 70 శాతానికి పైగా తగ్గిందని చెప్పారు. కోబ్రా కమాండోలు కూంబింగ్కు వస్తున్నారని తెలిస్తే అత్యంత భయంకరమైన నక్సలైట్లు కూడా వణికిపోతారని షా అన్నారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదులతో పోరాడటం, ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడం, నక్సలైట్లను కేవలం నాలుగు జిల్లాలకే పరిమితం చేయడం వంటి వాటిలో సీఆర్‌పీఎఫ్ సేవలు అసమానమని అమిత్ షా కొనియాడారు. దేశ ఐక్యత ,సమగ్రతను కాపాడటానికి సీఆర్పీఎఫ్ చేసిన త్యాగం మరువలేదని అన్నారు. దేశంలో ఎప్పుడైనా అశాంతి వాతావరణం నెలకొంటే అక్కడ సీఆర్పీఎఫ్ ఉంటే తాను నిశ్చింతగా ఉంటానని చెప్పారు. సీఆర్పీఎఫ్ స్థాపించిన దగ్గర నుంచి 2000 మంది సైనికులు దేశ భద్రత కోసం వివిధ రంగాల్లో ఎన్నో తాగాలు చేశారని అమిత్ షా గుర్తు చేశారు.' అమరవీరుల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేము. 2019లో రెండోవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దేశంలో వివిధ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరపుకోవాలని నిర్ణయించాం. సైనికుల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. సైనికుల అభ్యున్నతి, గౌరవం, వారి కుటుంబ కోసం అనేక సౌకర్యాలు అందించేందుకు మేం కృషి చేస్తాం' అని అమిత్ షా తెలిపారు.



# వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దు... సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

- వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని స్పష్టీకరణ
- సమాధానం ఇచ్చేందుకు వారం గడువు కోరిన కేంద్రం
- తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా
- ఇండియా కూటమి.. కలిసి పోరాడుతామన్న బెంగాల్ ఇంఎం మమత

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది.
వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ 73 పిటిషన్లు నమోదు కాగా.. గురువారం వరుసగా రెండో రోజూ సుప్రీం కోర్టు వాదనలు వింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరారు. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపారు.
ఈ క్రమంలో.. వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. "వక్ఫ్ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు. వక్ఫ్, వక్ఫ్ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి. మరో ఐదు రోజుల్లో రిజైన్డర్ దాఖలు చేయాలి" అని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది.
సుప్రీంకోర్టు సీజేఐ వ్యాఖ్యలు
సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం..అయితే ఇది దుర్వినియోగమైంది. అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా ? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమి లోనే ఉందని అంటున్నారు
చారిత్రక , పురావస్తు ఆస్తులను వక్ఫ్ గా ప్రకటించడానికి వీలు లేదు అంతకు ముందు.. వక్ఫ్ పిటిషన్ల విచారణను లైవ్ టెలికాస్ట్ కోరుతూ సుప్రీంకోర్ట్ బార్



అసోసియేషన్ లేఖ రాసింది. బుధవారం విచారణ టైంలో కిక్కిరిసిపోయిన కోర్టు హాల్‌లో కనీసం నిలబడటానికి కూడా స్థలం సరిపోలేదని, ఊపిరి ఆడక ఇద్దరు లాయర్లు స్పృహ కోల్పోయారని లేఖలో ప్రస్తావించింది.

## సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం



హైదరాబాద్: వక్ఫ్ (సవరణ) బిల్లుపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వైఖరి దేశవ్యాప్తంగా ముస్లింలకు ఊరట కలిగించిందన్నారు. న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం చేసిందన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంలో జరిగిన పరిణామాలను స్వాగతిస్తున్నామన్నారు.
అధికారంలోకి రాగానే వక్ఫ్ చట్టాన్ని అడ్డుకుంటాం. బీహార్ను వక్ఫ్ అల్లర్లతో మరో బెంగాల్(ముర్షిదాబాద్)గా మార్చాలని వాళ్లు(కేంద్రంలోని బీజేపీ) అనుకుంటున్నారు. ఆర్జేడీ నాయకత్వంలో అది అయ్యే పని కాదు అని తేజస్వి యాదవ్ అన్నారు. వక్ఫ్ చట్టం దేశ ప్రజల మధ్య ఐక్యతను క్రమంగా తుడిచిపెట్టేందుకేనని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వక్ఫ్ సవరణ చట్టం తెచ్చిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. ఇది ఫెడరలిజాన్ని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘించడమేనని అన్నారాయన. రాజ్యాంగ విరుద్ధమైన ఈ చర్య ద్వారా.. ఆరెస్సెస్, బీజేపీలు వక్ఫ్ చట్టం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని విమర్శించారు.
**ఇండియా కూటమి.. కలిసి పోరాడుదాం**
రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం అడ్డుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఇండియా కలిసి రావాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపు ఇచ్చారు. సొంత దేశంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం.. సౌదీ అరేబియా, దుబాయ్ లాంటి పశ్చిమ ఆసియా దేశాల నుంచి ఆతిథ్యం మాత్రం స్వీకరిస్తున్నారని మండిపడ్డారు. ఏకతాటిపైకి వచ్చి వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలు పోరాడాలని ఆమె అంటున్నారు.


# అమరావతి విమానాశ్రయ ప్రారంభం




అమరావతి: అమరావతి విమానాశ్రయం ప్రారంభోత్సవంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, అమరావతి నుండి ముంబైకి వెళ్లే అలయన్స్ ఎయిర్ విమానం 91634 ప్రయాణికుడికి బోర్డింగ్ పాస్‌ను అందజేస్తున్న దృశ్యం. ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే మరియు అజిత్ పవార్, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు , మహారాష్ట్ర

బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే మరియు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ బుధవారం అమరావతిలో వీక్షించారు. అమరావతి విమానాశ్రయంలో బోర్డింగ్ పాసులను ప్రదానం చేసిన దేవేంద్ర ఫడ్నవీస్ బోర్డింగ్ పాసులను ప్రదానం చేసి అమరావతి విమానాశ్రయం మరియు ఎయిర్ ఇండియా డెమో ఫ్లైట్‌ను ప్రారంభించారు. అమరావతిలో అమరావతి విమానాశ్రయం ప్రారంభోత్సవంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే మరియు అజిత్ పవార్, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే మరియు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరియు మహారాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే వీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే. తదితరులు పాల్గొన్నారు.
**ప్రధాని ప్రశంసలు** : అమరావతివిమానాశ్రయ ప్రారంభోత్సవం మహారాష్ట్రకు, ముఖ్యంగా విదర్భ ప్రాంతానికి శుభవార్త అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. అమరావతి విమానాశ్రయం వాణిజ్యాన్ని, రవాణా సదుపా యాన్ని మెరుగు పరుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరపు పోస్టుకు స్పందనగా, మోదీ ఇలా పేర్కొన్నారు: "మహారాష్ట్రకు, ప్రత్యేకించి విదర్భ ప్రాంతానికి ఇది గొప్ప వార్త. అమరావతిలో విమానాశ్రయం వాణి జ్యానికి ఊతమివ్వడంతోపాటు రవాణా సదుపాయాలను మెరుగుపరుస్తుంది."

## రాహుల్ గాంధీ అమెరికా పర్యటన ఖరారు



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్‌లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు.ఆ వర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## ఆర్థికంగా కుప్పకూలుతున్న హమాస్..!



గాజాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్ నిధులలేమితో కటకటలాడుతోంది. కనీసం సంస్థలోని సభ్యులకు కూడా చెల్లింపులు చేయలేని స్థితికి జారిపోయింది. ఈ పరిస్థితిని అరబ్ ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించాయట. ఈ విషయాన్ని గురువారం వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గాజాలోకి వెళ్లే మానవీయ సాయంలో ఇజ్రాయెల్ భారీగా కోత విధించడంతో.. హమాస్ దోచుకోని విక్రయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు ఆ సంస్థలో నిధుల పంపిణీకి బాధ్యత వహించేవారిని గుర్తించి మరీ ఇజ్రాయెల్ దళాలు అంతం చేస్తున్నాయి. హమాస్ గాజాకు చేరే మానవీయ సాయాన్ని పక్కదారి పట్టించడం, స్థానిక వ్యాపారులు, ప్రజలపై పన్నులు విధించడం వంటి చేసి సొమ్మును పోగేసేవి. విదేశీ నగదుతో బయట మానవీయ సాయం కొనుగోలు చేసి గాజాలో అత్యధిక ధరలకు విక్రయించి లాభపడేది. జనవరిలో కాల్పుల విరమణ వేళ గాజాలోకి మానవీయ సాయం, నిధుల పంపిణీ పెరిగింది.. కానీ, మార్చి నాటికి వీటిని బాగా తగ్గించారు. దీంతో హమాస్ శ్రేణులకు అందే సొమ్ముల్లో కూడా భారీగా కోతపడింది. వాస్తవానికి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలు కావడానికి ముందు ప్రతినెలా దాదాపు 15 మిలియన్ డాలర్లు ఖతార్ నుంచి లభించేవి. దీంతోపాటు ఏటా 500 మిలియన్ డాలర్లు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి నిధుల రూపంలో వచ్చేవి. గాజాలో పోరు మొదలయ్యాక నిధుల రాక బాగా కష్టతరంగా మారిపోయింది. అమెరికా ఆంక్షలు కూడా దీనికి కారణంగా నిలిచాయి. యుద్ధం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ పాలస్తీనా శాఖల నుంచి 180 మిలియన్ డాలర్లు తీసుకొన్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

# బిల్లులపై గడువు.. స్పందించిన ధన్‌ఖడ్

- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి తీసుకోవడానికి గడువును విధించిన సుప్రీం
- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని స్పష్టం
- ఈ అంశంపై తాజాగా స్పందించిన ఉపరాష్ట్రపతి




గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తాజాగా విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం యొక్క రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. "రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలి" అని ఉపాధ్యక్షుడు అన్నారు.
కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## జేఈఈ మెయిన్ సెషన్-2 ఫైనల్ కీ విడుదల



న్యూఢిల్లీ : జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫైనల్ 'కీ'ని ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ మేరకు ఫైనల్ 'కీ'ని https://jeemain.nta.nic.in/ లో అందుబాటులో ఉంచినట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ప్రకటించింది. రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 2 నుంచి 9 వరకు ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. గత జనవరి, ఇటీవల జరిగిన రెండు విడతల పరీక్షల్లోని ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయిస్తారు. అయితే, జేఈఈ-మెయిన్ పరీక్ష సమాధానాల్లో పలు తప్పిదాలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తుండడంపై ఇటీవల స్పందించిన ఎన్టీఏ.. తుది 'కీ' వచ్చేవరకు విద్యార్థులు వేచి చూడాలని సూచించింది. తుది 'కీ' మాత్రమే స్కోరును నిర్ణయిస్తుందని, ప్రాథమిక 'కీ'ల ఆధారంగా విద్యార్థులు ఓ నిర్ణయానికి రాకూడదని తెలిపింది.

# ఇక ఖాళీ చేయ్: పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. "విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుంది..? కశ్మీర్ భారత భూభాగం" అని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. "కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేం" అని వ్యాఖ్యలు చేశారు.
ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది.
"భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందే" అని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు.
**ఆ అపఖ్యాతి పాక్ సొంతం..**
"ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుంది" అని అని జైస్వాల్ అన్నారు. అలాగే ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. "మన అప్పగింత అభ్యర్థన మేరకు ఛోక్సీ అరెస్టయ్యారు. అతడిని భారత్‌కు తీసుకొచ్చే విషయంలో బెల్జియం ప్రభుత్వంతో కలిసిపనిచేస్తున్నాం" అని తెలిపారు.


## స్టార్ హీరో విజయ్‌కు ఫత్వా జారీ

**సినిమాల్లో ముస్లింలను తీవ్రవాదులుగా చూపించారని ఆరోపణలు**



చెన్నై : తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ అధినేత విజయ్ దళపతికి ఆల్‌ఇండియా ముస్లిం జమాత్(ఏఐఎంజే) షాక్ ఇచ్చింది. ఆయనకు వ్యతిరేకంగా ఏఐఎంజే అధ్యక్షుడు మౌలానా షహాబుద్దీన్ రజ్వీ ఫత్వాను జారీ చేశారు. ఆయన సినిమాల్లో ముస్లింలను తీవ్రవాదులుగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ముస్లిం కార్యక్రమాలకు విజయ్ను పిలవకూడదని, ఆయన ఏర్పాటు చేసిన వాటిల్లో కూడా పాల్గొన వద్దని సూచించారు. మరోవైపు ఈ ఫత్వా జారీ చేయడాన్ని తమిళనాడు ముస్లిం లీగ్ నాయకుడు ముస్తఫా తీవ్రంగా ఖండించారు. 'ఒక రాజకీయ పార్టీని స్థాపించి ముస్లింలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారు. అయితే తన సినిమాల్లో మాత్రం ముస్లింలను తీవ్రవాదాన్ని ప్రోత్సహించే వారిగా చూపించారు. తన ఇఫ్తార్ విందుకు జూదగాళ్లు, మద్యం సేవించే వారిని ఆహ్వానించారు. ఈ కారణంగా సున్నీ ముస్లింలు ఆయనపై కోపంగా ఉన్నారు. వారు విజయ్పై ఫత్వాను జారీ చేయాలని కోరారు. అందుకే నా సమాధానంగా, ముస్లింలు విజయ్తో కలిసి ఉండకూడదని సూచిస్తూ నేను ఫత్వా జారీ చేశా. ఆయనను ఏ కార్యక్రమానికి కూడా ఆహ్వానించవద్దు' అని రజ్వీ పేర్కొన్నారు.
**విజయ్పై పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు**
అయితే రజ్వీ ఫత్వా జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తమిళనాడు ముస్లిం లీగ్ నాయకుడు ముస్తఫా ఒక ప్రకటను విడుదల చేశారు. 'రంజాన్ మాసంలో విజయ్ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ విందుకు హాజరు కావడానికి విజయ్ రోజంతా ఉపవాసం ఉన్నారు. అయితే కొన్ని రాజకీయ పార్టీల ప్రోత్సహంతో విజయ్పై రజ్వీ ఇలాంటి పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారు. ఈ రజ్వీ బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సీఏఏకు మద్దతు ఇచ్చిన వ్యక్తి. వచ్చే ఎన్నికల్లో టీవీకేను ఓడించలేమని తెలుసుకున్న అధికార పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతుంది. దీనినితీవ్రంగా ఖండిస్తున్నా' అని ముస్తఫా అన్నారు.

## మస్క్ వంటి వారు అరుదు: పొగిడిన పుతిన్




రష్యా : టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలం నాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొరొలోవ్‌తో ఆయన్ను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్శిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిస్తారన్నారు. "మీకు తెలుసా.. అమెరికాలో మస్క్ అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగా చెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్యత్తులో నిజాలు అవుతాయి. అంతకుముందు జర్నలిస్ట్ టకర్ కార్ల్‌సన్‌తో మాట్లాడుతూ "ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు" అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతు డైన వ్యాపారవేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది అని పుతిన్ పేర్కొన్న సంగతి తెలిసిందే.
**స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు.. :** ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్ లింక్ వినియోగం మొదలుపెట్టినా.. 2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్లడించింది.

# మే 1 నుంచి నో ఫాస్టాగ్- అమల్లోకి కొత్త టోల్ విధానం




న్యూఢిల్లీ : ఇక రోడ్లపై వాహనదారుల ప్రయాణం మరింత సులభం కానుంది. 2025 మే 1 నుంచి నుంచి దేశంలో టోల్ కలెక్షన్ విధానంలో సంచలనాత్మక మార్పు అమలులోకి రానుంది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ఫాస్టాగ్ స్థానంలో జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ను ప్రవేశపెట్టబోతోంది. ఈ కొత్త విధానంతో పారదర్శకమైన టోల్ వసూళ్లుజరుగుతాయని అధికారులు అంటున్నారు. ఈ క్రమంలోనే ఫాస్టాగ్ను ఎత్తివేస్తారా? దాని స్థానంలో ఏది రానుంది? ఎప్పటి నుంచి అమలు? తదితర విషయాలు తెలుసుకుందాం.
**కేంద్ర మంత్రి ప్రకటన! :** కొత్త జీపీఎస్ ఆధారిత టోల్ విధానంపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవలే నాగ్ పుర్లో కీలక ప్రకటన చేశారు. కొత్తటోల్ విధానాన్ని 15రోజుల్లో ప్రకటిస్తామని, మే నెలలో ఇది ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఫాస్టాగ్ స్థానంలో గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ను తీసుకొస్తామని ప్రకటించారు.
**జీఎన్ఎస్ఎస్ అంటే ఏమిటి? :** ఫాస్టాగ్ స్థానంలో రానున్న గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సాంకేతికతను ఉపయోగించి, వాహనాలు రహదారిపై ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఛార్జీలను ఆటోమేటిక్‌గా వసూలు చేస్తుంది. దీని వల్ల టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగాల్సిన పనిలేదు. ఫలితంగా ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గుతుంది. 2016లో తీసుకొచ్చిన ఫాస్టాగ్ స్థానంలో జీఎన్ఎస్ఎస్‌ను తీసుకురానున్నారు. అయితే ఫాస్టాగ్ వచ్చిన తర్వాత టోల్ వసూళ్లు వేగంగా జరిగేవి. కానీ టోల్ ప్లాజాలలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల కొన్నిసార్లు ఆలస్యం అయ్యేవి. దీంతో హైవేపై వాహనాలు బారులు తీరి వావానదారులు ఇబ్బందిపడేవారు. ఈ క్రమంలో ఫాస్టాగ్ స్థానంలో జీఎన్ఎస్ఎస్‌ను తీసుకొస్తున్నారు.
**జీఎన్ఎస్ఎస్ ఆధారిత టోల్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?:** ఫాస్టాగ్ లానే జీఎన్ఎస్ఎస్ కూడా ఆర్ఎఫ్ఐడి టెక్నాల జీని ఉపయోగిస్తుంది. ఈ ట్యాగ్ను విండ్ షీల్డ్పై ఉంచాలి. ఆ తర్వాత జీఎన్ఎస్ఎస్ శాటిలైట్ ద్వారా వాహన కదలికలను ట్రాక్ చేస్తుంది. దీంతో వాహనం ప్రయాణించిన దూరం ఆదారంగా టోల్ రుసుము వసూల్ అవుతుంది. జీఎన్ఎస్ఎస్ ఆధారంగా మీ బ్యాంక్ ఖాతా నుంచి ఆటోమేటిక్గా అమౌంట్ కట్ అవుతుంది. కొత్త టోల్ విధానంలో ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ బిల్లింగ్ ఆప్షన్లు ఉంటాయని భావిస్తున్నారు.
**జీఎన్ఎస్ఎస్ వల్ల లాభాలు? :** ఫాస్టాగ్ స్థానంలో రాబోయే కొత్త టోల్ విధానం ద్వారా మీరు ప్రయాణించే దూరానికే టోల్ రుసుము పడుతుంది. కొత్త టోల్ వ్యవస్థ వచ్చిన తర్వాత టోల్ ప్లాజాలను తొలగిస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. దీంతో హైవేపై సుఖవంతమైన ప్రయాణం చేయవచ్చు. ట్రాఫిక్ తగ్గడం వల్ల వాయు కాలుష్యం కూడా తగ్గుతుంది. కొత్త టోల్ వసూలు వ్యవస్థను ప్రారంభ దశలో ట్రక్కులు, బస్సులు వంటి వాణిజ్య వాహనాలకు అమలు చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా భావిస్తోంది. ఆ తర్వాత దశలో ప్రైవేట్ వాహనాలను ఇదే విధానంలో చేర్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.



# శుభ శుక్రవారము

## సిలువపై యేసు ప్రభువు పలికిన ఏడు మాటలు

**క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినం తర్వాత అంత ప్రముఖమైన రోజు "గుడ్ ఫ్రైడే"! ఈ ఏడాది ఏప్రిల్ 18వ తేదీన వచ్చింది. ఏసుక్రీస్తు భక్తులంతా వేడుకలకు సిద్ధమవుతున్నారు. అయితే నిజానికి గుడ్ ఫ్రైడే రోజున ఏసును శిలువ వేశారు. ప్రభువు ఆ రోజున పరమపదించారు. మరి, ఆయనను హింసించి ప్రాణాలు తీసిన రోజు గుడ్ ఫ్రైడేగా ఎందుకు సెలబ్రేట్ చేసుకుంటారు**

*యేసును సిలువ మ్రానుకు మేకులతో కొట్టి చంపుతున్నప్పుడు యూదులు, శాస్త్రులు, పరిసయ్యులు, ప్రధానయాజకులు రోమా ప్రభుత్వముతో కలసితమ జీవిత విధానాన్ని ఆటంకపరిచే ఒక వ్యక్తిని చంపుతున్నామనుకున్నారు కానీ, లోకారంభములోనే "సిలువ" దేవుని ప్రణాళిక అని వారు గ్రహించలేదు. ఆదిలో మొదటి మానవులైన ఆదాము, అవ్వలు సృష్టికర్త అయిన దేవుని మాట అతిక్రమించుట ద్వారా పాపము చేసి దేవునికి దూరమయ్యారు. అప్పటినుండి మానవులు పాపములో పుట్టి పాపములోనే జీవిస్తూ దేవునికి దూరంగా వున్నా పరిస్థితి. ఆ మానవుని పాపమునుండి విడిపించి దేవునికి దగ్గర చేయడానికే యేసు క్రీస్తు ఈ లోకములో కన్యక గర్భమందు మానవునిగా జన్మించి ముప్పది మూడున్నర సంవత్సరాలు జీవించి సిలువలో మరణించి సమాధి చేయబడి మూడవ దినమందు లేపబడ్డాడు. క్రీస్తు పలికిన మాటలన్నీ శక్తివంతమైనవి. కానీ యేసు సిలువపై మనకోసం మరణించినప్పుడు పలికిన చివరి మాటలు తీవ్రంగా పరిగణించదగినవి. అవి మన జీవితాలను మార్చాలి. ఈ ఏడు మాటలు ఏమిటి మరియు వాటి నుండి మనం ఏమి నేర్చుకోవచ్చు?*

**మొదటి మాట..యేసు తండ్రీ, "వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను." (లూకా 23:34).**


యేసు పలికిన మొదటిమాట ఇలా "క్షమ" కలిగిన హృదయాన్ని వ్యక్తము చేయడము ద్వారా, యేసు "అతిక్రమం చేసేవారి కోసం మధ్యవర్తిత్వం" చేస్తాడనే ప్రవచనాన్ని నెరవేర్చాడు (యెషయా 53:12 ). సిలువలో యేసు క్రీస్తు జీవితం దాదాపుగా ముగుస్తున్న స్థితిలో, బాధ తీవ్రంగా ఉన్నా, ఆ వేదనకు బదులుగా, శత్రువుల కొరకు ప్రార్థించాడు. ఆయన హింసకు కారణమైన వాళ్ళు కఠినంగా శిక్షించాలని కాదు గాని వారిని క్షమించమని తండ్రిని వేడుకుంటున్నాడు. శత్రువుల కొరకు ప్రార్థించే క్రీస్తు ప్రేమలోని గొప్పతనం గూర్చి మనం నేర్చుకోవలసిన వారమై యున్నాము. ఈ ప్రేమ ఎటువంటి శత్రువులనైనా మిత్రులుగా మార్చేయగలదు. దోషులు ఉండవలసిన స్థానంలో వారికి బదులుగా ఏ తప్పు చేయని వ్యక్తి ఆ స్థానంలో శిక్ష పొందడం... ఇదే ఆ సిలువ గొప్పతనం.

ఈ లోకమందు యేసు జీవించినపుడు ఏది బోధించాడో అదే చేశాడు.

మత్తయి 5:44 నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.

యేసు క్రీస్తు షరతులు లేని క్షమను నేర్పించాడు. ఎటువంటి పాపాత్ములనైనా, చివరికి ఆయనను సిలువేసిన వారినైనా క్షమించగల ప్రేమా స్వరూపి. అసమానమైన ప్రేమ ఆ కలువరి ప్రేమ. మనంకూడా యేసులాగా మనలను హింసించేవారి కొరకు, బాధపెట్టే వారికొరకు ఈ క్షమాపణ ప్రార్థనను చేయ ప్రయత్నిద్దామా? క్షమా హృదయాన్ని కలిగివుందామా?

**రెండవ మాట అందు కాయన వానితో "నేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను." (లూకా 23:43).**



యేసు పలికిన రెండవమాట శుభ శుక్రవారం దినమందు యేసుక్రీస్తుతో పాటు కుడిప్రక్కన, ఎడమ ప్రక్కన ఇద్దరు దొంగలు సిలువ వేయబడ్డారు. వారిలో ఒక దొంగతో యేసు పలికిన "రక్షణ" తో కూడిన మాట.మన జీవితాల్లో ఏదైనా మంచి జరిగినప్పుడు నిజంగా దేవుడున్నాడని, వ్యతిరేక పరిస్థితి ఎదురైతే అసలు దేవుడున్నాడా? అని ప్రశ్నవేసే వారు మనలోనే ఉన్నారు. నిజముగా దేవుడుంటే నాకెందుకు ఈ కష్టాలు వస్తాయని ఒకరంటే అర్హతలేని నా జీవితానికి నీ దయ ప్రసాదించు దేవా అని ప్రాధేయపడే వారు మరొకరు.

రెండు విభిన్న స్వభావాలు కలిగిన ఇద్దరు దొంగలు యేసు సిలువకు ఇరువైపులా ఉన్నారుబీ వారు కూడా యేసుతో సిలువ వేయబడ్డారు. శ్రమ కలిగినప్పుడు ఒకడు దూషించాడు కాని మరొకడు తన జీవితంలో తాను అనుభవిస్తున్న శిక్షతనకు తగినదని, చేసిన పాపాలకు తగిన శిక్ష పొందుతున్నానని ఒప్పుకున్నాడు. అంతేకాదు, యేసు క్రీస్తు ప్రభువని నమ్మి "నీ రాజ్యంలో జ్ఞాపకము చేసుకోమని" వేడుకున్నాడు.

మరణపు అంచుల్లో ఆ వ్యక్తికి కలిగిన పశ్చాత్తాపం ఆక్షణమే అతని జీవితాన్ని మార్చేసింది. యేసు క్రీస్తు ఆ వ్యక్తి మాటలను విన్నాడు... ప్రశ్నలు అడుగలేదు, తీర్పు చెప్పలేదు, మారు మాట్లాడకుండా "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు" అని రక్షణతో కూడిన అభయమును ఇచ్చాడు. సిలువలో గొప్ప తనం ఇదే. మనం ఎటువంటి జీవితం జీవించినా, ఎటువంటి పరిస్థితిలో మనమున్నా...సిలువ దగ్గరే రక్షణ దొరుకుతుంది. ఇదే యేసు క్రీస్తు క్షమాపణతో కూడిన ప్రేమలో మనం పొందే రక్షణ.

**మూడవ మాట.. యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి "అమ్మా, యిదిగో నీ కుమారుడు" అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి "యిదిగో నీ తల్లి" అని చెప్పెను. ఆ గడియనుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను.!" (యోహాను 19:26-27).**

యేసు తన తల్లి మరియ గూర్చి చెప్పిన "ఆప్యాయతతో కూడిన బాధ్యత" నెరవేర్చే మాట.

**ఇక్కడ ముగ్గురు వ్యక్తులు.. మూడు వ్యక్తీకరణలు**

**కుమారుని పోగొట్టుకుంటున్న తల్లి మరియు బాధ:**

ప్రథమఫలమైన యేసు క్రీస్తును పరిశుద్ధాత్మద్వారా పొందినప్పుడు ఆమె జీవితం ధన్యమయింది. ఆయన్ని రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా చూడాలనుకుంది. ఈ లోకంలో ఏ తల్లైనా తన కుమారుని యెడల ఎన్నో ఆశలు కలిగి ఉంటుంది. కాని సిలువలో తన కుమారుణ్ణి చూడవలసి వచ్చేసరికి ఆమె హృదయం పగిలిపోయింది. ప్రసవ వేదన కంటే భయంకరమైన సిలువ శ్రమ చూస్తూ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కన్నీరు మున్నీరై విలపించింది. కడవరకు కుమారుని కనిపెట్టుకొని ఉంది.

**తల్లి పట్ల కుమారుని బాధ్యత:**

కుటుంబం యొక్క ప్రాధాన్యత, కుటుంబం పట్ల మన బాధ్యత ఎలా నిర్వర్తించాలో యేసుక్రీస్తు మాటలను బట్టి నేర్చుకోవచ్చు. అంతేకాదు, నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుమను ఆజ్ఞ యెడల ఆయన విధేయత చూసి నేర్చుకోగలం. తలిదండ్రులను గౌరవించి వారి ప్రతి సమస్యలో ఇబ్బందిలో మనవంతు బాధ్యత కలిగియుండడం క్రీస్తును పోలి నడుచుకునే క్రైస్తవ జీవితం.

**తనకు అప్పజెప్పిన పనిని నెరవేర్చిన శిష్యుడు:**


దేవునికి అందుబాటులో ఉన్నవారికే పని అప్పజెప్పుతాడని గ్రహించాలి. ఈ అనుభవం కేవలం క్రీస్తును సంపూర్ణంగా అర్థం చేసుకున్నవారికే సాధ్యం. యోహాను క్రీస్తును సంపూర్ణంగా అర్థం చేసుకున్నాడు కాబట్టే సిలువకు దగ్గరగా, ఆయనకు అందుబాటులో ఉన్నాడు. ఇదిగో నీ తల్లి అని చెప్పగానే తన యింట చేర్చుకొన్నాడు. క్రీస్తుకు ఎంత సన్నిహితంగా మనం జీవిస్తే, అంత దేవుని చిత్తాన్ని తెలుసుకో గలుగుతాము. అప్పుడే మన జీవితం ధన్యమవుతుంది, క్రీస్తుతో మన అనుబంధం పరిపూరణ్ణం అవుతుంది. ఈ అనుభవం గుండా ప్రయాణించే మనకు దేవుడు పని అప్పజెప్పుతాడు. అప్పజెప్పిన పనిని నెరవేర్చినప్పుడు దేవుడు మనలను అశీర్వదించి అభివృద్ధిపరుస్తాడు.

**నాల్గవ మాట ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు "ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని" అర్థము. (మత్తయి 27:46).**

నాల్గవ మాట "ఆవేదన" తో కూడిన యేసుమాట.ఇది సూర్యోదయం తర్వాత తొమ్మిదవ గంటకు లేదా మధ్యాహ్నం 3 గంటలకు జరిగింది, అప్పటికి యేసు ఆరు గంటలు సిలువపై వేదన అనుభవించాడు.

దేవుని అనాది కాల సంకల్పంబీ ఇప్పుడు క్రీస్తుతో మనలను దగ్గర చేసుకోవాలనుకుంటున్నాడు. తన కుమారుడు పొందబోయే ప్రతి గాయం మనలను స్వస్థపరచి విడుదల కలుగజేస్తుందని, తాను పొందబోయే ప్రతి నింద, బాధ, శ్రమ సర్వమానవాళిని నరకము నుండి తప్పించగలదని తండ్రి నిశ్చయించి నిన్ను నన్ను ప్రేమించి తన కుమారుని తృణీకరించి శాపగ్రస్తమైన శిక్షను విమోచన క్రయధనంగా తండ్రి కుమారుని చేయి విడిచేస్తేబీ మన పాప భారాన్ని మోస్తూ "నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని" యేసు ప్రాణము విడచి తండ్రికి మనలను దగ్గరగా చేర్చాడు. ఇదే తండ్రి ప్రేమ!

విడిచిపెట్టబడటం ఒక భయంకరమైన అనుభవం ఆవేదన, కానీ దేవునిచే విడిచిపెట్టబడటం అత్యంత దారుణం! యేసు మానవాళి యొక్క పాపాలను స్వయంగా తీసుకుంటున్నాడు - "దేవుడు మనందరి దోషమును ఆయనపై మోపాడు" ( యెషయా 53:6 ) - మరియు పాప శిక్షతో సంబంధం ఉన్న దేనినీ సహించడు, పాపులను ప్రేమిస్తాడు కాని పాపమును ద్వేషిస్తాడు. పాపం బాధను కలిగిస్తుంది మరియు పాపం మనల్ని దేవుని నుండి ఎలా దూరం చేస్తుందో అర్థం చేసుకోవడం వల్ల కలిగే భావోద్వేగ గాయంతో సహా దాని పూర్తి బరువును క్రీస్తు భరించాడు! దేవునికి మనము దగ్గర అవ్వడానికి యేసు దేవుని నుండి దూరం చేయబడ్డాడు.



క్రీస్తు పొందిన ప్రతి శ్రమ మనకొరకేనని, కుమారుని మనకనుగ్రహించిన తండ్రి ప్రేమను గ్రహించి. మన జీవితాలను మార్చుకొని ఆ క్రీస్తు సిలువలో సంపూర్ణ రక్షణానుభవం పొంది తండ్రి దగ్గరకు చేరుకుందామా!

**ఐదవ మాట లేఖనము నెరవేరునట్లు "నేను దప్పిగొను చున్నాననెను.!" (యోహాను 19:28).**

ఉదయమునుండి సిలువను మోస్తూ, కొరడా దెబ్బలు వలన రక్తము కారుతూ, గొల్గొతా అనబడిన ఎత్తైన స్థలములో వేయబడిన సిలువలో వ్రేలాడుతూ శారీరక "శ్రమ" తో దప్పిక కలిగి మాట్లాడిన మాట.

కీర్తన 69:21 "వారు చేదును నాకు ఆహారముగా పెట్టిరి నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి" అనే ప్రవచనము నెరవేర్పు:

మదర్ థెరిస్సా తన ఆశ్రమంలోని ప్రార్థనా గదిలో గోడపై "దప్పిగొనుచున్నాను" అనే ఆంగ్ల భాషాలో పదాలు వ్రాసియుండేవట. పరిశుద్ధ గ్రంథంలో ఎన్నో మాటలుంటే మీరెందుకు కేవలం ఈ చిన్న పదమే వ్రాసారని ఆమెను అడిగితే ఆమె ఇచ్చిన జవాబు "ఆత్మలకొరకైన దాహం".

యేసు క్రీస్తు అనేక సందర్భాల్లో తాను దప్పిక కలిగియున్నాడని గమనించగలం. మత్తయి 25 అధ్యాయములో "నేను దప్పి గొంటిని, మీరు నాకు దాహమియ్యలేదను" సంగతి వివరిస్తూ మిక్కిలి అల్పులైన వారి దాహమును తీర్చితే నాకు తీర్చినట్టేనని ప్రభువు బోధించాడు. అనగా మన సమాజంలో బలహీనులైనటువంటి వారికి మనవంతు సహాయం చేయడం ధన్యకరం. మదర్ థెరిస్సా ఆలోచనలు కూడా ఇవే.

దాహమునకు కొన్ని నీళ్లు ఇవ్వమని సమరయ స్త్రీతో యేసు పలికిన మాటలు తన శారీరక దప్పికను గూర్చి కాదు గాని ఆత్మీయ దప్పిక అని గమనించగలం. ఎప్పుడైతే రాబోయే మెస్సయ్య యేసయ్యేనని కనుగొన్నదో తన జీవితాన్నిక్రీస్తుకు అంకితం చేసుకుంది. సమరయ ప్రదేశమంతటా సువార్తను ప్రకటించింది.

"నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడుబీ నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని" సమరయ స్త్రీతో చెప్పిన దేవుడు సిలువలో దప్పిగొనుచున్నాడు. ఆశ్చర్యంగా ఉ ంది కదా! రక్షించబడిన మన ఆత్మలు తన దగ్గరకు రావాలనే ఆత్మీయ దప్పిక.

కలువరిలో క్రీస్తు పొందిన శ్రమ మనకొరకేనని గ్రహించి ఆ సిలువ యొద్దకు చేరి రక్షించబడిన అనుభవం కలిగియున్నమనం ఆ శ్రమను అనేకులకు వివరించే ప్రయత్నంతో సిలువలో క్రీస్తు దాహమును తీర్చినవారమవుతాము .ప్రయత్నిద్దామా?

**ఆరవ మాట. "యేసు ఆ చిరక పుచ్చుకొని "సమాప్తమైనది చెప్పి" తల వంచి ఆత్మను అప్పగించెను. (యోహాను 19:30).**

"సంపూర్ణత" తో కూడిన ఆరవమాటను యోహాను నమోదు చేశాడు.

"సమాప్తమైనది" అను మాట గ్రీకు భాషలో అర్థం "పూర్తిగా చెల్లించెను" "ముగిసినది".

యేసు క్రీస్తు సిలువలో ఈ మాటను పలికినప్పుడు, తండ్రి తనకిచ్చిన పనిని నెరవేర్చి సిలువలో సమాప్తము చేశాడు. తండ్రి తనకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చి సిలువలో సమాప్తము చేశాడు. ఆయన అందరికొరకు విమోచన క్రయధనముగా మనకు బదులుగా క్రీస్తు సిలువ ద్వారా పూర్తిగా చెల్లించాడు.

మెస్సయ్యను గూర్చిన ప్రవచనాల నెరవేర్పు సిలువ త్యాగంలో సంపూర్ణమై సమాప్తమైనది. నశించినదానిని వెదకి రక్షించాలనే తన మొదటి రాకడ ఉద్దేశం నెరవేర్చబడింది. ఏ భేదమును లేక అందరునూ పాపము చేసి దేవుడు అనుగ్రహించే మహిమను మనం పొందలేనప్పుడు యేసు క్రీస్తు ద్వారా పాప బంధకాల్లో ఉన్నమనం విడిపించబడి నీతిమంతులుగా తీర్చబడాలనే ఉద్దేశం నెరవేర్చబడింది.

పరిపూర్ణమైనవాడు, అసంపూర్ణమైన మన కొరకు తన్ను తాను అర్పించుకొనుటకు సిద్ధపడ్డా డు. తద్వారా అసంపూర్ణులమైన మనం ఆయనలో పరిపూర్ణులం అవుతాము. ప్రస్తుతం నేను అసంపూర్ణుడను, క్రీస్తు సిలువ సంపూర్ణమవుతేనే, ఒకనాడు మహిమలో క్రీస్తుతో నేను పరిపూర్ణుడవుతాను. అప్పుడు యేసులాగే ఉంటాను. ఆమేన్!

దేవుడు మీకు ఏ పని పూర్తి చేయడానికి ఇచ్చాడు? మనకోసం తన పనిని పూర్తి చేయడానికి చివరి వరకు సహించిన వ్యక్తిలా మనం కూడా అంకితభావంతో ఉండగలమా?

**ఏడవ మాట ... అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను". ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను. (లూకా 23:46).**

చివరిమాట "సంతృప్తి" తో కూడిన మాట.

ఇంచుమించు ఉదయం 9 గంటలకు యేసు నేరస్తుడని తీర్పు ప్రకటించి సిలువవేయాలని నిర్ణయించారు. వ్యతిరేకపు తీర్పు. సమాజ బహిష్కరణ చేసి, పాళెము వెలుపట వధకు సిద్ధపరిచారు. శరీరమంతా గాయాలతో నిలువెల్లా నలుగ గొట్టి, మోమున ఉమ్మివేసి, పిడుగుద్దులు గుద్ది, దూషించి, అవమానించారు. యూదుల రాజువని తలకు ముళ్ళ కిరీటము పెట్టి అపహసించారు.


రక్తం ఏరులై పారింది. నడినెత్తి మొదలుకొని అరికాలు వరకు రక్తసిక్తమైన శరీరం, అడుగు ఆపితే అహంకారుల ఆగడాలు... చెళ్ళున చీల్చే కొరడా దెబ్బలు, ... భారమైన సిలువను మోయలేక మోస్తూ మోస్తూ, హాహాకారాల ఊరేగింపు... గొల్గొతా కొండకు చేరింది సిలువ ప్రస్థానం.

తులువల మధ్య వ్రేలాడిన ప్రేమ బావుటాకు మేకులు కొడితే... క్షమించింది, నా శరీరరం మీ కొరకేనని, నా రక్తం మీ అందరి కొరకేనని ధారపోసి తన ఆత్మను తండ్రి చేతికి అప్పగించి చివరకు తన ప్రాణాన్ని మనకొరకు అర్పించాడు యేసు క్రీస్తు.

సముద్రమంత సిరాతో రాసినా వర్ణించలేని ఆ క్రీస్తు ప్రేమ మన ఊహలకే అందనిది ఈ సిలువ త్యాగం. మన పాప శాప దోషములు ఆయన్ని సిలువేస్తే మౌనంగా భరించగలిగింది ఆ అమర ప్రేమ. సమూల మార్పే లక్ష్యంగా, చివరి బొట్టువరకు కార్చిన రుధిరం మన రక్షణకు ఆధారమైతేబీ విరిగి నలిగిన హృదయాలతో ఆయన్ను చేరుకోలేకపోతే ఆ సిలువ సమర్పణకు అర్థమేముంది? విలువలేని మన జీవితాలకు విలువైన తన జీవితం సిలువలో అర్పించాడు. వెలపెట్టిన ఆయన ప్రాణం మనకు ఉచితముగా రక్షణనిస్తేబీ రక్షించబడి, మన ఆత్మలను క్రీస్తుకు అప్పగించుకొనగలిగితేనే ఆ త్యాగానికి, సిలువకు అర్థం. తన వ్యతిరేకుల చేతుల్లో స్వేచ్ఛగా తనను తాను అప్పగించుకున్నవాడు ఇప్పుడు తనను తాను తన తండ్రి చేతుల్లోకి అప్పగించుకుంటున్నాడు. జీవితంలో ఆయన ఎల్లప్పుడూ తన తండ్రి చిత్తానికి లొంగిపోయాడు మరియు ఇప్పుడు మరణంలో కూడా అది భిన్నంగా ఉండదు.

**సుదర్శన్ బెన్ హర్, సీనియర్ పాస్టర్, 8074 216 140**

## "గొల్గొతా" అనే కొండమీద శిలువ



ఏసుక్రీస్తుకు "గొల్గొతా" అనే కొండమీద శిలువ వేశారు. ఆ కొండ పేరు వింటేనే జనం వణికిపోతారు. తీవ్ర నేరాలు చేసినవారిని అక్కడ ఘోరంగా శిక్షిస్తారు. అలాంటి చోట ప్రజల పాపాలను కడిగేందుకు వచ్చిన ఏసును శిలువ వేశారు. మనుషులు చేసిన పాపాలకు తాను బలవ్వాలని ఆయన నిశ్చయించుకున్నాడు. ఆ విధంగా ప్రభువు రక్తం నేలపై చింది మానవులు పరిశుద్ధులయ్యారు. ఏసు వచ్చిన పని పరిసమాపం కావడంతో పరలోకానికి వెళ్లే దారి తెరుచుకున్నది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఏసుకు శిలువ వేశారు. ఈ సంఘటనతో భూమి, ఆకాశం దద్దరిల్లిపోయాయి. కొండలు బద్దలైపోయాయి. దేవాలయం తెర రెండుగా చీలిపోయింది. పాపులంతా పుణ్యమూర్తులయ్యారు. దుఃఖ బాధలు దూరమైపోయాయి. మనుషులంతా కల్మషం లేని చిన్నపిల్లల్లా మారిపోయారు. ఏసు శిలువతో జనులందరికీ ఉచితంగా క్షమాపణ లభించినట్టైంది.ఏసుక్రీస్తును శుక్రవారం రోజున శిలువ వేశారు. అలా ఆయన తుది శ్వాస విడిచారు. మరి, అలాంటి రోజును నిజానికి అశుభదినంగా జరుపుకోవాలి. కానీ, ప్రభువు మానవ కల్యాణం కోసం శిలువ పొందాడు కాబట్టి, మనుషులకు కొత్త జీవితాన్ని ప్రసాదించాడు కాబట్టి, ఆయన సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతో "గుడ్ ఫ్రైడే"గా సెలబ్రేట్ చేసుకుంటారు. ఆ రోజున దేవుడి మందిరానికి చేరుకొని, ప్రభువు సన్నిధిలో ఆయన చెప్పిన 7 అమూల్యమైన వాక్యాలను స్మరించుకుంటారు. అవి ఏసు మరణవాంగ్మూలం వంటివిగా భావిస్తారు. తనను హింసించి శిలువ వేసినవారిని క్షమించమని దేవుడు సూచిస్తాడు.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
శుక్రవారం
18 ఏప్రిల్ 2025
సూర్య సినిమా


# 'డియర్ ఉమ' చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి- సుమయ రెడ్డి

తెలుగమ్మాయి అయిన సుమయరెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం నాడు ప్రీ




రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ .. 'అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది. ఆ తరువాత సాయి రాజేష్ తో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ వల్లే రదన్ మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి' అని అన్నారు.

# 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' ఫస్ట్ సింగిల్

దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో రూపొందుతున్న తెలుగు- కన్నడ బైలింగ్వల్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి'. బృందా ఆచార్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్‌టైనర్స్ బ్యానర్ పై హెచ్ కె ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజిన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ హర ఓం సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. జుధాన్ శ్యాండీ ఈ సాంగ్‌ని డివైన్ వైబ్‌తో పవర్ ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఆశ గురించి తేలియజేసే బట్టు విజయ్ కుమార్ లిరిక్స్ మీనింగ్ ఫుల్ గా వున్నాయి. మంగ్లీ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్ళాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు. తేజస్ ఆర్ ఎడిటర్. రఘు మైసూర్ ప్రొడక్షన్ డిజైనర్.



# 'ముత్తయ్య' నుంచి 'అరవైల పడుసోడు..' సాంగ్



కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్‌టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరోయిన్ సమంత చేతుల మీదుగా ఈ సినిమా నుంచి 'అరవైల పడుసోడు..' పాటను రిలీజ్ చేశారు. 'అరవైల పడుసోడు..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ సూపర్ హిట్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. శివకృష్ణ చారి ఎర్రోజు క్యాచీ లిరిక్స్ రాయగా, విద్యాసాగర్ బంకుపల్లి ఆకట్టుకునేలా పాడారు. 'అరవైల పడుసోడు..' పాట ఎలా ఉందో చూస్తే - 'అరవైల పడుసోడు ఎగిరెగిరి పడతాడు తుమ్మాకో తంబాకో తెలవదులేండి.... ఇరవైలా ముసలోడు ఎవ్వనికీ ఇనడీడు తుండేసి బండేసె ఆగం సుండి.... ఎర్రి సోమరికాడు ఎడ్డి కొండడుకాడు జర్ర కిర్రాకు జేస్తాడు మట్టున జూడు... మళ్లీ సోపతిగాడు ఈడో ఎచ్చులపోడు. ఈళ్ళు ఓతాన కూడిన్రో అంగడె సూడు....' అంటూ సాగుతుందీ పాట.


# 'ఏ ఎల్ సీ సీ' ట్రైయిలర్ రిలీజ్

సినీ అభిమానులకు సంతోషకరమైన వార్త! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్‌రావు కోలా దర్శకత్వంలో రూపొందిన 'ఏ ఎల్ సీ సీ' (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్. ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను రిలీజ్ చేశారు. ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిటూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు.



# తారక్ 'డ్రాగన్'...

ప్రస్తుతం టాలీవుడ్‌లో హైప్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్టులలో ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్ టాప్‌లో ఉంటుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఇది ఒకటి. అలాగే ప్రశాంత్ నీల్ కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ఎన్టీఆర్‌తో చేస్తున్న ఫస్ట్ డైరెక్షన్ కావడంతో అంచనాలు ఊహించని స్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించి రెగ్యులర్ షూట్ ఇప్పటికే మొదలైన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంటెన్స్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్ 'డ్రాగన్' అని పరిశ్రమలో బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ రుక్మిణి ఎంపికైనట్లు సమాచారం. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే.. ప్రశాంత్ నీల్ తన కేజీఎఫ్, సలార్ సినిమాలకు పనిచేసిన మేజర్ టెక్నీషియన్స్‌ను ఈ సినిమాకూ కొనసాగిస్తున్నారు. వీటన్నింటి మీదే సినిమా స్కేలు ఎలా ఉంటుందో అర్థమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పాన్ ఇండియా లెవెల్‌లో దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక లేటెస్ట్ సమాచారం ప్రకారం ఈ నెల 22న ఎన్టీఆర్ షూట్‌కి జాయిన్ కాబోతున్నారు. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ ప్లాన్ చేశారు. ఏకధాటిగా మూడు వారాల పాటు కొనసాగనున్న ఈ షెడ్యూల్ మే 15న పూర్తవుతుంది. ఇందులో అత్యంత కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించబోతున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ మొత్తం సినిమాలో హైలైట్ కానుందట. ఎంతో గట్టి ప్రిపరేషన్ తర్వాతే దీనిని తెరకెక్కించేందుకు ప్లాన్ చేసారని సమాచారం. ఎన్టీఆర్ ఈ పాత్ర కోసం బాడీ లాంగ్వేజ్‌తో పాటు బరువు కూడా తగ్గించినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటుగా ఎన్టీఆర్ ప్రస్తుతం మరో హై బడ్జెట్ మూవీ వార్ 2లో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి బాలీవుడ్ యాక్షన్ యూనివర్స్‌లో అడుగుపెడుతున్న ఎన్టీఆర్, ఆ సినిమా షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకుంటున్నాడు.



# విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలతో 'మధురం'

ఆచార్య, ఆర్ఆర్ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి.. 'మధురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. 'ఎ మెమొరబుల్ లవ్' ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు. "చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత 'ఆచార్య' షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో 'మధురం' చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్లు మాత్రమే తాగాను. డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం.





# '# సింగిల్' నుంచి ది ఫ్రస్ట్రేషన్ యాంథమ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడు. ఫస్ట్ సింగిల్ ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీ. సెకండ్ సింగిల్ గ్రూవ్ టు ది ఫ్రస్ట్రేషన్ యాంథమ్ సిద్రకైంది సింగిల్ బతుకు కొద్దిసేపటి క్రితం విడుదలైంది. "ఫ్రస్ట్రేషన్ యాంథెమ్"గా ఈ పాట, ఒంటరి జీవితాన్ని ఒక వేడుకలా చూపి స్తుంది. పాటలో సరదా సాహిత్యం, ఆకట్టుకునే మాస్ అప్పీల్ ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్ వోకల్స్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యంతో ఈ సాంగ్ అలరిస్తోంది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్‌తో కలిసి ఒంటరితనంని హ్యూమర్‌తో జోడిస్తూ చెప్పడం హిలేరియస్‌గా వుంది. కేతికాశర్మ, ఇవానా ఈ చిత్రంలో హీరోయిన్స్. ఈ చిత్రా నికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడి టింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి.



# 30న కిల్లర్ గ్లింప్స్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ మరో సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ "కిల్లర్" సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం ప్యాచ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ నెల 30న ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. సరికొత్త సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ గా లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేందుకు "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ముస్తాభవుతోంది. ఈ సినిమాను త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044